## తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

హైదరాబాద్,తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురుస్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత

# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :254 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: ఆదివారం 15-12-2024 | పేజీలు:4 వెల: 2.00

## గ్రీన్ ఛానెల్ ద్వారా మెస్ ఛార్జీలు చెల్లిస్తాం..



హైదరాబాద్,మెస్ ఛార్జీలు గ్రీన్ ఛానెల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా హాస్టళ్లలో భోజనం, వసతి గృహాలను సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సహా మంత్రులు స్వయంగా పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ సాంఘిక సంక్షేమ పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (బాయ్స్) షేక్ పెట్‌లో పర్యటించారు. సంక్షేమ పాఠశాల లో లైబ్రరీ నీ కంప్యూటర్ ల్యాబ్ లో అందుతున్న కోర్స్ లను, డిజిటల్ క్లాస్ రూం సీఓఈ ద్వారా విద్యార్థులకు అందే ప్రత్యేక కోర్సులు తదితర వాటిని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అనంతరం గురుకుల పాఠశాలలో కామన్ డైట్ మెనూను మంత్రి ప్రారంభించారు. కొత్త డైట్ ప్రారంభం అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురుకులాల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు , ఎమ్మెల్యేలు ఈరోజు హాస్టల్ లలో సందర్శిస్తున్నారని తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న 8 లక్షల మంది బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం గురుకులాల్లో తల్లిదండ్రులను భావించి మా భవిష్యత్ మీద అని అభయమిచ్చి ఇక్కడ చేరిన వారికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. గత 10 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయిందని గుర్తుచేశారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్ లు ఇచ్చి బదిలీలు చేసి నియామకాలు చేపట్టి అధ్యాపక వర్గ అసహనాన్ని తొలగించామన్నారు. ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా 25 వేల పాఠశాలకు 11 వందల కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామని మంత్రి అన్నారు. పుస్తకాలు, డ్రెస్ లు సమయానికి అందిస్తున్నామన్నారు. ఇప్పుడున్న ధరలను పోలిస్తే 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచామన్నారు. గతంలో కిరాయిల ఇవ్వలేదని గురుకుల అద్దె భవనాలు ఖాళీ చేసే పరిస్థితి ఉంటే.. అద్దె బిల్లులు చెల్లించా మన్నారు. మెస్ ఛార్జీలు గ్రీన్ ఛానెల్ ద్వారా చెల్లిస్తామన్నారు. రాబోయే కాలంలో ఆరోగ్యంగా ఉంటూ మానసికంగా బలంగా ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో మీరంతా భాగస్వామ్యం కావాలన్నారు. జూడో, చెస్ ఇక్కడ ఎక్కువగా ఆడుతున్నారన్నారని తెలిపారు. మేము ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అకుంఠిత దీక్షతో చదువుకొని మీ ముందు మంత్రిగా ఇక్కడ ఉన్న అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారని గుర్తుచేశారు. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి , టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం,ఫైనాన్స్ సెక్రెటరీ రామకృష్ణ గురుకులాల్లో చదివి ఇక్కడికి ఎదిగారని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ నవ రత్నాలు స్థాపించి టెక్నికల్‌గా దేశం ఎక్కడికో ఎదిగిందన్నారు. మీరు మీ తెలివిని మెరుగు పరుచుకోవాలన్నారు. కరీంనగర్ లోక్ సభ ఆశీర్వాదంతో పార్లమెంటు సభ్యుడుగా తెలంగాణ కోసం కొట్లాడి తెలంగాణ సాధించుకున్నామన్నారు. మీ తల్లిదండ్రులకు గ్రామానికి తెలంగాణకి పేరు తెచ్చే విధంగా మీరు ఎదగాలని విద్యార్థులను కోరారు. మీకు మున్సిపల్ వాటర్ రేపటి నుండి ఉచితంగా వస్తాయన్నారు. ఈ గురుకలాల్లో ఒక బోర్ వేసి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. మౌళిక వసతులు కల్పనలు 25 లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు.

## బహుముఖ ప్రతిభా కేంద్రాలుగా గురుకులాలను తీర్చిదిద్దండి

చిలుకూరు : విద్యారంగం పై పెట్టే డబ్బులు ఖర్చు కాదని.. అది వారిపై పెట్టే పెట్టుబడి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ను ప్రారంభించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లలో ఒకే విధమైన మెనూ అమలు చేస్తున్నారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త మెనూ రూపొందించింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం విద్యార్థులను ద్దేశించి ప్రసంగిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెంచుతామన్నారు. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఇటీవలే డైట్ ఛార్జీలు పెంచారన్నారు. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని చెప్పారు. పాఠశాలల్లోని విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు బాగున్నాయని చెప్పారు. విద్యార్థులకు ఆరు నెలల తరువాత పుస్తకాలు ఇస్తే ఏం ప్రయోజనమని అంటూ తమ ప్రభుత్వంలో స్కూల్ ప్రారంభమైన మొదటి రోజే పుస్తకాలు అందజేస్తున్నట్టు తెలిపారు. గురుకులాల్లో చదివిన ఓ విద్యార్థి చనిపోవడం చాలా బాధాకరం అని తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలని తమ ప్రయత్నమని చెప్పారు రేవంత్ రెడ్డి. టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం, మాజీ డీజీపీ మహేందర్రెడ్డి ఒకప్పటి గురుకులాల విద్యార్థులే అని చెప్పారు. వాటిలో చదివి ఎందరో ఉన్నతస్థాయికి వెళ్లారన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకున్న వాళ్లు ఎంతో మంది గొప్పగా రాణించారన్నారు..ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలలో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని అంటూ దానికి అనుగుణంగా విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, విద్యా ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నామన్నారు రేవంత్ రెడ్డి. డైట్, కాస్మోటిక్, మౌలిక వసతులకు గత ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని ఎత్తి పొడిచారు. కాని తమ ప్రజా ప్రభుత్వం అని నిరూపించేందుకు సింగిల్ స్ట్రోక్ లో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామన్నారు. పెరిగిన ధరలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ 200 శాతం పెంచామని తెలిపారు. రాష్ట్రంలోని 26వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23లక్షలు విద్యార్థులు చదువుకుంటున్నారని, అలాగే 11వేల ప్రయివేటుశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు ఉన్నారనన్నారు. ప్రయివేట్ స్కూల్స్ లో చదువు చెప్పేవారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ఎక్కు అర్హత ఉందా? అని ప్రశించారు రేవంత్ . అర్హత కలిగిన, నిష్టాతులైన ఉపాధ్యాయం వర్గం ఉన్నప్పటికీ మనం మల్టీ టాలెంటెడ్ స్టూడెంట్స్ ను ఎందుకు తయారు చేయలేకపోతున్నామని అన్నారు.. ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఈ విషయంపై ఆలోచన చేయాలని కోరారు. శ్రీమంతుడుకి , పేదవాడికి వారి పిల్లల పట్ల ఒకే రకమైన ప్రేమ ఉంటుందని అంటూ మనల్ని నమ్మి వాళ్లు ప్రభుత్వం హాస్టళ్లకు పంపితే మనం ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు ముఖ్యమంత్రి. గురుకుల



పాఠశాలలో మరణాల వంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందదన్నారు%ఔ% ఇక విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించామని చెప్పారు రేవంత్.. కుట్టు పనికి ఇచ్చే రుసుం రూ.25 నుంచి రూ.75 కు పెంచామన్నారు.. అలాగే ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇక వారంలో రెండు,మూడు రోజులు రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు..విద్యాసంస్థల నుంచి బయటకు వస్తున్న విద్యార్థులలో నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగ సమస్య పెరుగుతోందని అభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి.. దీనిని అధిగమించేందుకు రాష్ట్రంలో 75 ఐటీఐ లను టాటా సంస్థతో కలిసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయనున్నామన్నారు.. దీంతో పాటుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ దేశానికే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతామని అన్నారు. 2028 ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించిన వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో నిఖత్ జరీన్, సిరాజ్ లాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు.. విద్యార్థులలో ఉన్న క్రీడా ప్రతిభను కూడా వ్యాయమ ఉపాధ్యాయులు గుర్తించి వారిని పొత్సహించాలని కోరారు. ఇక సమావేశం ముగిసిన అనంతరం రేవంత్ రెడ్డి విద్యార్థుల తో కలసి భోజనం చేశారు.

### మంత్రులు సైతం

గురుకులాల బాటలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు గురుకులాలను సందర్శించారు. ఖమ్మం జిల్లా బోనకల్ పాఠశాలలో కామన్ డైట్ మెనూను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. షేక్పేట గురుకుల పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. తరగతి గదిలో డిజిటల్ బోర్డు పనితీరును పరిశీలించారు. సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లో గురుకుల పాఠశాలను మంత్రి ఉత్తమక్కుమార్ రెడ్డి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల, కళాశాలల్లో విద్యా బోధన, సమస్యలపై మంత్రి ఆరా తీశారు.

## కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

హైదరాబాద్, డిసెంబర్ 14 : విద్యార్థుల ఆరోగ్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తద్వారా విద్యార్థులు ప్రాణాలు సంకటంగా మారాయని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి వారికి చికిత్స అందించారని పేర్కొన్నారు. నాలుగు రోజులు గడించినా అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని



నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం. చూడడానికి వెళ్తే ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటారు. సబితా ఇంద్రా రెడ్డిని, సత్యవతి రాథోడ్‌ని అరెస్టు చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తుపై లేదా? నిన్న నల్గొండ %–% కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురయ్యాడు. ఆసుపత్రి పాలయ్యాడు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాక్‌లు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ముద్దు నిద్ర వేడడం లేదు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తోంది..




హైదరాబాద్,డిసెంబర్ 14 : ఎట్లుండే తెలంగాణ.. ఎట్ల అయింది.. ముఖ్యంగా గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లిదండ్రులలో ఆవేదన రేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారని కేటీఆర్ విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ పడితే ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.. పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి. కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు.. గురుకుల బిడ్డల గుండెచప్పుడు వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయకండి.. గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి అని కేటీఆర్ సూచించారు. చివరకు ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలాంటి ఘటనలు జరిగితే మీరు ఊరుకుంటారా రాహుల్‌జీ...?

హైదరాబాద్,కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్ చేపట్టిన కూల్చివేతలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు మీ కుటుంబంలో జరిగితే, అంగీకరించగలరా..? రాహుల్ గాంధీ జీ అని కేటీఆర్ అడిగారు. పట్టింపు, మానవత్వం లేని ప్రభుత్వాలే ఇలాంటి చర్యలకు పాల్పడుతాయి. తెలంగాణలో ఇంట్లో ఇద్దరు మహిళలు ఉండగానే.. బుల్డోజర్లతో

## నేను ఎక్కడికీ పారిపోలేదు.. అజ్ఞాతం వార్తలపై స్పందించిన మోహన్‌బాబు



హైదరాబాద్,మంచు మోహన్ బాబు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి హత్యాయత్నం కేసులో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా మోహన్ బాబు కనిపించలేదని సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో అజ్ఞాతం వార్తలపై మోహన్ బాబు స్పందించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. ఇంట్లోనే వైద్య సంరక్షణలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.'నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా ముందస్తు బెయిల్ తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. అందులో ఎలాంటి నిజం లేదు. నేను ఎక్కడికీ పారిపోలేదు. ప్రస్తుతం ఇంట్లో వైద్య సంరక్షణలో ఉన్నాను. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలు రాయొద్దని మీడియాను కోరుతున్నాను' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. కాగా, జల్‌పల్లిలో ఉన్న తన నివాసంలో జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదైన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని.. అయితే ఆయన ఎక్కడా కనిపించడం లేదని ఉదయం నుంచి వార్తలు వస్తున్నాయి. నిన్నటి నుంచి మోహన్‌బాబు కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ కేసులో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మోహన్ బాబు అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించిందని.. దీంతో మోహన్ బాబు అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు అజ్ఞాతంలోకి వెళ్లిపో యినట్లు వార్తలు వచ్చాయి.

### మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు..

మంగళవారం రాత్రి జల్‌పల్లిలో ఉన్న తన నివాసంలో జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి ఆయనపై పహాడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో మొదట మోహన్ బాబుపై 118(1) బీఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదయ్యింది. అనంతరం లీగల్ ఒపీనియన్ తీసుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు గురువారం నాడు 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసుకు సంబంధించి హైకోర్ట్‌లో మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో పేర్కొన్నాడు. కాగా.. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారించిన ధర్మాసనం పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న మోహన్ బాబు అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఈ పిటిషన్‌కు సంబంధించి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## మైనార్టీల పట్ల వివక్ష లేదు..

హైదరాబాద్,లోక్‌సభలో భారత రాజ్యాంగంపై కొనసాగుతున్న చర్చల్లో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. దేశంలో మైనార్టీల పట్ల ఎలాంటి వివక్ష లేదని వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఫ్రాన్స్, స్పెయిన్, ఇండోనేషియా లాంటి దేశాల్లో ఉన్న ముస్లింలతో పోలిస్తే, భారత్‌లోని ముస్లింలు చాలా బెటర్‌గా ఉన్నారని కొనియాడారు. అందుకే పొరుగు దేశాల్లో ఉంటున్న మైనార్టీలు కూడా ఆశ్రయం కోరుతున్నారని కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే, ఇతర దేశాల్లో మైనార్టీలకు కల్పిస్తున్న ఓటింగ్ హక్కుల గురించి కూడా కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలియజేశారు. అలాగే, మన దేశంలో తమ హక్కులను కాపాడుకునేందుకు మైనార్టీలకు న్యాయ రక్షణ కల్పిస్తోందన్నారు. ఇక, దేశం గురించి మాట్లాడే సమయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎందుకంటే, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతదేశం యొక్క ఇమేజ్‌పై అది ప్రభావం చూపంచే అవకాశం ఉందన్నారు. ప్రజాస్వామ్య రంగంలో భారత్‌తో ఏ దేశాన్ని కూడా పోల్చొద్దన్నారు. దీంతో పాటు దేశ ఆర్థిక ప్రగతిలో చాలా గ్యాప్‌లు ఉన్నాయి..



అందుకే ప్రధాన మంత్రి వికసిత్ భారత్ నినాదాన్ని ఇచ్చారని చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన నుంచి ఇన్నాళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా ఎందుకు మార్చలేకపోయిందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ప్రశ్నించారు.

## సంపాదకీయం

ఆదివారం 15-12-2024

# ప్రార్థనా స్థలాల చట్టంపై పదే పదే చర్చ ఎందుకు?

భారతదేశం లౌకిక దేశం. పౌరులు స్వేచ్ఛగా తమ మతాలను ఆచరించవచ్చు. మత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడటం ప్రభుత్వాల విధి. అలాగే మతం ప్రాతిపదికన ప్రభుత్వాలు ఏటువంటి నిర్ణయాలు తీసుకోకూడదు. ఇక, మత స్వేచ్ఛకు సంబంధించిన ఎన్నో చట్టాలు ఉన్నాయి. వాటిలో ప్రముఖమైనది ప్రార్థనా స్థలాల చట్టం. 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు అస్థిత్వంలో ఉన్న మతపరమైన కట్టడాలు. వాటి గుర్తింపు, స్వభావాన్ని, నిర్మాణాన్ని రక్షించేందుకు ఉద్దేశించిన చట్టం ఇది. మతపరమైన కట్టడాలు అంటే అవి దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారా లు...ఏవైనా కావచ్చు, 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు వాటి స్వరూపం ఎలా ఉందో అలాగే కొనసాగించాలని ఈ చట్టం చెబుతోంది. అయోధ్యలో బాబ్రీ మసీదు స్థానంలో రామ మంది రం నిర్మించాలని బీజేపీ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమం బలం పుంజుకోవడంతో కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1991లో 'ది ప్లేస్ ఆఫ్ వర్షిప్ (స్పెషల్ ప్రొవిజన్స్)' చట్టం తీసుకొచ్చింది. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ దీనిని గట్టిగా వ్యతిరేకించింది. 1991లో అమల్లోకి వచ్చిన ఈ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. సర్వోన్నత న్యాయస్థానం ఇప్పుడు వాటిని విచారిస్తోంది. కాగా, మతపరమైన ప్రార్థనా స్థలాలను సర్వే చేయాలని కోరుతూ కొత్తగా దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించరాదని, ప్రస్తుతం విచారణలో ఉన్న పిటిషన్లపై తాత్కాలిక లేదా తుది ఉత్తర్వులు జారీ చేయరాదని దేశంలోని అన్ని కోర్టులను సుప్రీంకోర్టు తాజాగా ఆదేశిం చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 చెల్లుబాటుపై విచారణ జరిపి, తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు కోర్టులు సంయమనం పాటించాలని తెలిపింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. దీంతో జ్ఞానవాపి, మథుర, సంభల్ సహా 10 మసీదులు, దర్గాలపై హిందూ పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ నిలిచిపోయింది. వీటి మతపరమైన అసలు స్వభావాన్ని తెలుసుకునేందుకు సర్వే చేయాలని ఈ పిటిషనర్లు కోరుతున్నారు. సీజేఐ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 6 పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలను ఇచ్చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 నిబంధన లను సవాల్ చేస్తూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్ కూడా వీటిలో ఉంది. ఈ పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రార్థనా స్థలాల చట్టం1991 మీద దాఖలైన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు చెప్పబోయే తీర్పు మీద దేశంలో ప్రస్తుతం వివాదంలో చిక్కుకున్న డజన్ల కొద్దీ ప్రార్థనాలయాల భవిష్యత్ ఆధారపడి ఉంది. ఇందులో ఎక్కువ భాగం కట్టడాలు ముస్లింలకు చెందినవి. వీటి మీద హిందూ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. కోర్టు కేసుల్లో చిక్కుకున్న వాటిలో జ్ఞానవాపి, షాహి ఈద్గా, వారణాసి, మథురలోని రెండు వివాదాస్పద మసీదులు ఉన్నాయి. రెండు వారాల కిందట అజ్మీర్ దర్గా విషయంలో దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం రాజస్థాన్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అజ్మీర్‌లో ప్రతిరోజూ వేలమంది సందర్శించే 13వ శతాబ్దానికి చెందిన ఈ సూఫీ మందిరాన్ని హిందూ ఆలయం మీద నిర్మించారని కోర్టులో పిటిషన్ దాఖలైంది. నెల రోజుల కిందట ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ 16వ శతాబ్దానికి చెందిన మసీదులో సర్వే నిర్వహించాలని కోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. ఇందులో నలుగురు మరణించారు. సర్వే నిర్వహించాలన్న కోర్టు నిర్ణయంపై ముస్లిం సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కోర్టులు సర్వేకు ఆదేశాలు జారీ చేసినప్పుడల్లా ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. జ్ఞానవాపి మసీదు విషయంలోనూ ఇదే జరిగింది. 17వ శతాబ్దంలో కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మసీదు నిర్మించారని హిందూ సంఘాలు ఆరోపించాయి. జ్ఞానవాపి మసీదులో సర్వే నిర్వహించాలన్న కోర్టు ఆదేశాలను ముస్లిం సంఘాలు వ్యతిరేకించాయి. ఇది 1991 ప్రార్థనా స్థలాల చట్టానికి విరుద్ధమనేది వారి వాదన. అయితే 2022లో సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ సర్వేను ఆపాలని చెప్పలేదు. 1947 ఆగస్టు 15నాటికి ఉన్నప్రార్థనాలయాల స్వభావాన్ని మార్చడానికి ప్రయత్నించనంత వరకు, వాటిపై దర్యాప్తును 1991 చట్టం నిరోధించలేదని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. ఈ ఉత్తర్వులను అనేక మంది విమర్శించారు. వివిధ ఆరోపణల వల్ల స్థలాల చారిత్రక స్థితిని నిర్ణయించడం అనేది మతాల మధ్య ఘర్షణలను, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చట్టాన్ని తొలగించినా లేక బలహీనపరిచినా అది ఇలాంటి అనేక పిటిషన్లకు గేట్లు తెరవడం లాంటిదేనని ప్రతిపక్ష నాయకులు, ముస్లిం సంఘాల నేతలు భావిస్తున్నారు. దీని వల్ల దేశంలో హిందువులు, ముస్లింల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని అంటున్నారు.

# ఎవరికి వారే యమునా తీరే




న్యూఢిల్లీ,మోడీ ప్రభుత్వ దూకుడు విధానాలకు అడ్డుకట్ట వేయాలని, ఈ మేరకు సమష్టిగా పోరాటం సాగించాలన్న లక్ష్యంతో ఏర్పడిన ఇండియా కూటమి నాయకత్వంపై విభేదాలు తలెత్తాయి. మహారాష్ట్రలో మహాయుతి కూటమి అఖండ విజయం సాధించడం, ఇండియా కూటమి భాగస్వామ్య మహావికాస్ అఘాడీ చాలా పేలవం కావడం కూటమి నాయకత్వంలో మార్పు అవసరమన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలు, నిర్ణయాలు సరిగ్గా లేనందునే మహారాష్ట్రలో ఫలితాలు రాలేదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బహిరంగంగా ధ్వజమెత్తారు. అవసరమైతే ఇండియా కూటమికి తాను నాయకత్వం వహిస్తానని ప్రకటించారు. దీంతో కూటమి నాయకత్వంలో మార్పు అవసరమన్న అభిప్రాయాలు బయటపడుతున్నాయి. మమతా బెనర్జీయే నాయకత్వం వహించగల సమర్థురాలని, ఆమెకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే భవిష్యత్‌లో ఫలితాలు బాగుంటాయని ప్రతిపాదనలు ముందుకు వస్తున్నాయి. ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్, ఎన్‌సిపి (ఎస్‌పి) అధినేత శరద్ పవార్ కూడా మమతా బెనర్జీకి మద్దతు పలుకుతున్నారు. శివసేన (యుబిటి) అధినేత కూడా మమత నాయకత్వం మంచిదే అన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కాంగ్రెస్ మాత్రం దీనికి అంగీకరించడం లేదు. కాంగ్రెస్ అభ్యంతరం పట్టించుకోవలసిన విషయం కాదని, ఇండియా కూటమికి నాయకత్వం బాధ్యత మమతా బెనర్జీకే తప్పనిసరిగా అప్పగించాలన్నది తన అభిప్రాయమని ఆర్‌జెడి చీఫ్ లాలూ ప్రసాద్ పాట్నాలో ఒక కార్యక్రమం సందర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. శివసేన (యుబిటి) రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ ఇండియా కూటమి నాయకత్వం విషయమై తమ పార్టీ బహిరంగంగా చర్చించడానికి సిద్ధంగా ఉందని ఢిల్లీలో వెల్లడించారు.కాంగ్రెస్ నాయకత్వంతో తమకు మంచి సంబంధాలున్నాయని, అయితే కూటమిని మరింత బలోపేతం చేయాలనుకుంటే ప్రతివారూ దీనిపై చర్చించాలన్న ఆసక్తితో ఉంటారని పేర్కొన్నారు. మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాకరే, లాలూ ప్రసాద్, శరద్ పవార్, అఖిలేశ్ యాదవ్ ఇలా ఎవరైనా సరే ఎవరు నాయకత్వం వహించడానికి అత్యంత సమర్థులో అన్న అంశంపై చర్చలు లోతుగా జరగాలని రౌత్ సూచించారు. మమతా బెనర్జీకి లాలూప్రసాద్ యాదవ్ బహిరంగంగా మద్దతు పలకడం కూటమిలోని భాగస్వాములైన పార్టీలపై ప్రభావం చూపిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్‌లో అంతర్మథనం ప్రారంభమైంది. రానున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలన్న అవసరం ఏర్పడుతోందని కాంగ్రెస్ భావిస్తోంది. వచ్చే ఏడాది బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలకు ఆర్‌జెడి కాంగ్రెస్ పొత్తుతో పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఆర్‌జెడి చీఫ్ కాంగ్రెస్‌ను పక్కన పెట్టి తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి మద్దతు పలకడం రాజకీయంగా చర్చకు దారి తీస్తోంది. బీహార్‌లో ఆర్‌జెడి అంతగా ప్రభావం చూపించలేకపోతోంది. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లో మొత్తం 40 లోక్‌సభ స్థానాలకు ఆర్‌జెడి 23 స్థానాల్లో పోటీచేయగా, కేవలం నాలుగు స్థానాల్లో మాత్రమే విజయం సాధించగలిగింది. కాంగ్రెస్ 9 స్థానాల్లో పోటీ చేసి మూడు స్థానాల్లో గెలుపొందింది. ఏదేమైనా హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి ఓటమి పొందడం ఇతర రాష్ట్రాలపై కూడా ప్రభావం చూపిస్తుంది. ఈ నేపథ్యంలో లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబర్ 10న పార్లమెంట్ అనుబంధ భవనంలో కాంగ్రెస్ ఎంపిల సమావేశంలో మాట్లాడుతూ లోక్‌సభలో ఏకైక భారీ విపక్షం కాంగ్రెస్ పార్టీయేనని, ప్రతి అంశాన్నీ సమస్యను పరిష్కరించే సామర్థ్యం కాంగ్రెస్‌కు ఉందని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ నాయకత్వానికి లాలూ ప్రసాద్, ఎన్‌సిపి (ఎస్‌పి) చీఫ్ శరద్‌పవార్ మద్దతు పలుకుతున్నట్టు ప్రకటించిన మరునాడే రాహుల్ ఈ వ్యాఖ్య చేయడం గమనార్హం. ఇండియా కూటమి నాయకులతో మన నాయకత్వ సంబంధం హార్థికమైనదని, అందువల్ల కూటమి భాగస్వామ్య నేతల వ్యాఖ్యలకు స్పందించవద్దని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై, అద్వానీ అంశంపై ఒత్తిడి పెంచడానికి పోరాటం సాగించాలని రాహుల్ సూచించినట్టు కాంగ్రెస్ ఎంపి ఒకరు పేర్కొన్నారు. అయితే పార్లమెంట్ సమావేశాల్లో అదానీపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌కు మద్దతు విషయంలో ఆర్‌జెడి, తృణమూల్ కాంగ్రెస్ ఎంపిలు దూరంగా ఉంటున్నారు. పార్లమెంట్ కార్యకలాపాలు సజావుగా జరగకుండా ఆటంకం కలిగిస్తున్నారని బిజెపి, కాంగ్రెస్ పార్టీలపై తృణమూల్ కాంగ్రెస్ ఎంపి కళ్యాణ్ బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేయడం ఈ సందర్భంగా గమనించాల్సిన అవసరం ఉంది. బిజెపి, కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు వల్లనే సభ వాయిదా పడుతోందని ఆ రెండు పార్టీలు మాట్లాడడానికే ఎక్కువ అవకాశం లభిస్తోందని, తమకు అవకాశం లభించడం లేదని ఆయన ఆరోపించారు. అయితే రాజ్యసభ ఛైర్మన్, జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు మాత్రం ఇండియా కూటమి భాగస్వాములైన అన్ని పార్టీలు మద్దతు పలుకుతూ సంతకాలు చేశాయి. ఈ సంఘటన ఇండియా కూటమి సమైక్యంగా ఉందని చెప్పడానికి బలమైన ఉదాహరణ కాదు. చాలా అంశాల్లో ఇండియా కూటమి నేతలు ఎవరికి వారే యమునా తీరేలా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఆమ్‌ఆద్మీ పార్టీ కూటమికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. కూటమి భాగస్వామ్య పార్టీలు చాలా వరకు కాంగ్రెస్ నాయకత్వంపై సంతృప్తిగా ఉండడం లేదు. మరో వైపు కూటమి నాయకత్వ మార్పుకు కాంగ్రెస్ మొగ్గు చూపడం లేదు.

# దేశంపై పాశ్చాత్య నమూనాలు..




తమ 80వ వార్షికోత్సవం సందర్భంగా ప్రపంచ బ్యాంకు, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) వలస వారసత్వాలు సంస్కరణలు, రాడికల్ పునర్నిర్మాణం కోసం మరోసారి ఇటీవల పిలుపునిచ్చాయి. గ్లోబల్ సౌత్ / ప్రపంచంలోని అత్యధిక దేశాలలోని పౌరసమాజ సంస్థల నుండి వాటికి వ్యతిరేకంగా నిరసనల నేపథ్యంలో ఈ పిలుపునిచ్చాయి. వీటి కారణంగానే గ్లోబల్ సౌత్‌లో ఎక్కువ భాగం నేడు అప్పులలో కూరుకుపోయామనే భావన బలపడుతుంది. ఈ సంస్థలలో 'స్పష్టంగా' సమస్యాత్మక నాయకత్వం ఉంది. అవి ఎల్లప్పుడూ అమెరికా, ఐరోపా దేశాల ప్రయోజనాల పట్లనే దృష్టి సారిస్తున్నాయి. 1949లో, అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రూమాన్ తన 'పాయింట్ ఫోర్' ప్రసంగంలో, అమెరికా కేంద్రీకృత ప్రపంచం వైపు చరిత్ర గమనాన్ని రూపొందించిన 'అభివృద్ధి' గురించిన ప్రభావవంతమైన దృష్టిని ప్రవేశపెట్టారు. ట్రూమాన్ ప్రసంగం గ్లోబల్ సౌత్‌ను 'అభివృద్ధి చెందని'దిగా రూపొందించింది. ఈ దేశాలకు పారిశ్రామికీకరణ, ఆర్థిక విస్తరణ ద్వారా పాశ్చాత్య శైలి ఆధునికీకరణ అవసరమని సూచిస్తుంది. పెట్టుబడులు, సాంకేతిక మద్దతు ద్వారా ఈ దేశాలకు 'అభివృద్ధి చెందడానికి' అమెరికా సహాయం చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ఈ వాక్చాతుర్యం అభివృద్ధి నమూనా కోసం సైద్ధాంతిక పునాదిని స్థాపించింది. ఇది పారిశ్రామికంగా లేని, వనరులు సమృద్ధిగా ఉన్న, చారిత్రాత్మకంగా వలస రాజ్యాల దేశాలను 'వెనుకబడినవి'గా పరిగణించింది. పాశ్చాత్య జోక్యం వారి పురోగతికి అవసరమైనదిగా చిత్రీకరించింది. 2020 లో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్అండ్ టెక్నాలజీకి చెందిన ప్రొఫెసర్ జాసన్ హికెల్ ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ గ్లోబల్ గవర్నెన్స్‌లో 'ఆర్థిక వర్ణవివక్ష' ని కొనసాగించే వలసవాద శకం సూత్రాలలో పాతుకుపోయిన సంస్థలుగా అభివర్ణించారు. ఈ రెండు సంస్థలు అసమానత, పేదరికం, ఆర్థికంగా ఆధారపడటానికి ఆజ్యంపోసే నయా -ఉదారవాద నిర్మాణ సర్దుబాటు కార్యక్రమాలతో బాధపడుతున్న గ్లోబల్ సౌత్‌ను అట్టడుగుకు నెట్టివేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రధానంగా అమెరికా, ఐరోపా దేశాలను అసమానంగా బలపరుస్తాయని ఆయన వాదించారు.ప్రొఫెసర్ హికెల్ ఈ సంస్థలలో ఓటింగ్ శక్తిలో అసమతుల్యత గురించి అంతర్ దృష్టిని ఇచ్చారు (ఉదా. బంగ్లాదేశ్ ఓటు కంటే 41 రెట్లు అధికంగా ఉన్న బ్రిటిష్ ఓటు). బ్రెట్టన్ వుడ్ కాన్ఫరెన్స్‌లో 1944లో జన్మించిన ఈ సంస్థలను ప్రధానంగా రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో పునర్నిర్మాణానికి సహాయం చేయడానికి రూపొందించారు. ఆర్థిక వ్యవస్థలను స్థిరీకరించేందుకు, అభివృద్ధిని వేగవంతం చేస్తామని సంస్థలు ప్రతిజ్ఞ చేశాయి. పశ్చిమ ఐరోపాకు విదేశీ నిధులను అందించడానికి అమెరికా స్థాపించిన మార్షల్ ప్లాన్ నుండి పోటీ కారణంగా నెమ్మదిగా అభివృద్ధి చెందుతున్న దేశాల వైపు దృష్టి మళ్ళింది. ఆ తర్వాత భారత దేశం, గ్లోబల్ సౌత్‌లో చాలా వరకు, ఈ ఆర్థిక సంస్థలు నయా ఉదారవాద విధానాలను అమలు చేసే సాధనాలుగా పరిగణనపొందాయి. అయితే ఈ రెండు ప్రపంచ ఆర్థిక సంస్థల నుండి మద్దతు పొందిన దేశాలు, సమాజాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడం, ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించలేకపోవడం సర్వత్రా కనిపిస్తున్నది. భారతదేశ గ్రామీణ ప్రాంతాల నుండి ఆఫ్రికాలోని సంఘర్షణ ప్రాంతాల వరకు ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ ప్రభావం గల ఖండాలు, ఆర్థిక వ్యవస్థలు, సిద్ధాంతాలు విస్తరించి ఉన్నాయి. 1990వ దశకం ప్రారంభంలో భారత ప్రభుత్వం ఐఎంఎఫ్ రుణ పరిస్థితుల ద్వారా ఒత్తిడికి గురైంది. నిర్మాణాత్మక సర్దుబాటు కార్యక్రమాలను స్వీకరించింది. మనం నేడు ఉదార ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన ఘనులుగా భావిస్తున్న పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ వంటి వారు స్వతహాగా ఉదారవాద విధానాలపట్ల నమ్మకం, అవగాహన ఉన్నవారు కాదని, ఈ రెండు సంస్థల షరతులకు తలవంచి, తమ ద్రవ్య సర్దుబాటుకోసం విచ్చలవిడిగా రుణాలు తీసుకోవడం ప్రారంభించిన వారేనని ఈ సందర్భంగా గమనించాలి. సబ్సిడీలను తగ్గించడం, మార్కెట్లను నియంత్రించడం, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడంలను ఆధునీకరణకు మార్గాలుగా వీరు చిత్రీకరించారు. కానీ మహారాష్ట్రలోని రైతులకు, 'ఆధునీకరణ' అంటే వారు అకస్మాత్తుగా కార్పొరేట్ అగ్రి బిజినెస్‌లతో పోటీపడవలసి వచ్చింది. తరచుగా అదానీ, అంబానీ వంటి శక్తివంతమైన భారతీయ కార్పొరేట్‌ల ముందు తలవంచాల్సి వచ్చింది.భారతదేశంలో, అనేక ప్రపంచ బ్యాంకు ఆర్థిక ప్రాజెక్టులు నీరు, ఇంధనం కార్యక్రమాలను సులభతరం చేయడానికి ప్రజలను స్థానభ్రంశం చేశాయి. తరచుగా ప్రభావిత జనాభా జీవనోపాధిని విస్మరిస్తారు. పర్యావరణ సమస్యలపట్ల ప్రపంచ బ్యాంకు విధానంలో కూడా ఈ వలస వారసత్వం కనిపిస్తుంది. అటవీ నిర్మూలన, భూమి క్షీణత, జీవవైవిధ్య నష్టానికి దోహదపడే శిలాజ ఇంధన ప్రాజెక్టులు, అగ్రిబిజినెస్ వెంచర్‌లకు నిధులు సమకూర్చినందుకు విమర్శలను ఎదుర్కొంది. కొన్ని ఒత్తిడుల కారణంగా ఇటీవల కాలంలో క్లైమేట్ ఫైనాన్సింగ్ పునరుత్పాదక ఇంధనం, విపత్తు తట్టుకునే ఇంధనంపై దృష్టి కేంద్రీకరించినప్పటికీ, అంతర్లీన ఆర్థిక నమూనా కార్బన్ వాణిజ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి మార్కెట్ ఆధారిత పరిష్కారాలకు ప్రాధాన్యతనిస్తూనే ఉంది. ప్రపంచ బ్యాంకు షరతులపై రుణాలు ఇవ్వడం ద్వారా ప్రపంచ పర్యావరణ సంక్షోభాలను పరిష్కరిస్తున్నట్లు పేర్కొంది. ఇది తరచుగా మార్కెట్‌కు ప్రయోజనం చేకూర్చే నమూనాలను విధించడం ద్వారా పర్యావరణ హానిని పునరావృతం చేయడం, సామాజిక అసమానతలను తీవ్రతరం చేయడం ద్వారా కూడా దోహదపడుతుంది. నేడు సంపన్న దేశాలైన అమెరికా, ఐరోపా ఆర్థికంగా అనేక సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. వారు అనుసరిస్తున్న ఆర్థిక, అభివృద్ధి నమూనాలు ప్రశ్నార్థకం అవుతున్నాయి. కానీ, అటువంటి నమూనాలను రుణాలకు షరతుల పేరుతో తమ ప్రయోజనాలకు అనువుగా ఉండే విధంగా గ్లోబల్ సౌత్ దేశాలపై రుద్దే ప్రయత్నం ఈరెండు సంస్థలు చేస్తున్నాయి. ఈ రెండు సంస్థల నుండి రుణాలు తీసుకోవడం ప్రారంభమైన తర్వాతనే భారత దేశంలో ఆర్థిక అసమానతలు గణనీయంగా పెరుగుతూ ఉండటం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం, గ్రామీణ- పట్టణ అంతరాలు పెరగడం, వ్యవసాయ- గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు సంక్షోభాలలో చిక్కుకోవడాన్ని మనం చూస్తున్నాము. 80వ వార్షికోత్సవంలో ప్రవేశిస్తున్న ఈ రెండు సంస్థలు ప్రతిపాదించే నమూనాలు పర్యావరణానికి హానికరమైనవి. పైగా, దోపిడీ, హింసాత్మక ప్రవృత్తికి దోహదకారి అయినవని గమనించాలి. ఈ సంస్థలు స్థానికంగా కలిగించే వృద్ధి కంటే పాశ్చాత్య ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తాయి. గ్లోబల్ నార్త్‌కు ప్రత్యేక హక్కులు కల్పించే ప్రపంచ సోపానక్రమాన్ని బలోపేతం చేస్తాయి. బహుళజాతి సంస్థలకు, సంపన్న దేశాలకు సేవలందించే ఒక ఎజెండాను ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ బ్యాంకు అనేక దేశాలను శాశ్వతమైన పరాధీనత, రుణ ఉచ్చులలో ఉంచే ఆర్థిక వ్యవస్థను శాశ్వతం చేసింది. ప్రజలు, సమాజాలు, ఆర్థిక వ్యవస్థలు, ప్రకృతిపై వారు విధ్వంసం చేసినప్పటికీ, ప్రపంచ బ్యాంక్, ఐఎఫ్ఎఫ్ ఎటువంటి జవాబుదారీతనం వహించడం లేదు. వారి సంబంధిత వ్యవస్థాపక చార్టర్‌లు వారికి చట్టపరమైన, వస్తుపరమైన జవాబుదారీతనం నుండి పూర్తి నిరోధక శక్తిని అందిస్తాయి.

# శభాష్ గుకేశ్....కల నిజమైంది!

చెన్నైకి చెందిన పద్దెనిమిదేళ్ల గుకేశ్ దొమ్మరాజు ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ సాధించిన అతి పిన్న వయస్కుడిగా అవతరించాడు. దొమ్మరాజు ఇప్పుడు ప్రపంచ చెస్ కింగ్. సింగపూర్ లో జరిగిన టోర్నీలో హోరాహోరీగా సాగిన 14వ రౌండ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌ను ఓడించాడు. గుకేశ్ మొత్తంగా 7.5 పాయింట్లతో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. ఇప్పుడు దేశం మొత్తం ఈ కుర్రాడి గురించే మాట్లాడుకుంటోంది. గుకేశ్‌కి ఇది తొలి ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్. గెలిస్తే ఏం చేస్తారని సింగపూర్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నకు.. 'నాకు తెలియదు, ముందుగా సంతోషిస్తాను' అని బదులిచ్చారు గుకేశ్ .మరోవైపు, ఢిల్లీ నుంచి గల్లీ వరకు గుకేశ్‌పై అభినందనల వర్షం కురుస్తోంది. ఆయన సాధించిన విజయం చారిత్రకం, అసాధారణం అన్నారు ప్రధాని మోడీ. అతను దేశం గర్వపడేలా చేశాడని.. ఈ విజయం చెస్‌లో శక్తిమంతమైన దేశంగా భారత ముద్రను చాటిందని అభినందించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. అతిపిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ సొంతం చేసుకోవడం ద్వారా దొమ్మరాజు గుకేశ్ చరిత్ర సృష్టించారు. ఆయన తెలుగువాడు కావడం గర్వకారణం. 18 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించిన తొలివ్యక్తిగా గుకేశ్ నిలిచారు. అతడి ఘనతను యావత్తు దేశం ఆస్వాదిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని అందుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షిచారు. ఇంకా ఈ జాబితాలో అనేక మంది ప్రముఖులు ఉన్నారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, మాజీ సీఎం జగన్ గుకేశ్ కు అభినందనలు తెలిపారు. గుకేశ్ తండ్రి పేరు రజనీకాంత్, ఈఎన్‌టీ సర్జన్‌గా పనిచేసేవారు. కుమారుడికి చెస్‌పై ఉన్న ఆసక్తిని గమనించిన రజనీకాంత్ 2017లో వైద్య వృత్తిని విడిచిపెట్టారు. గుకేశ్ తల్లి డాక్టర్ పద్మకుమారి మద్రాసు మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్. గుకేశ్ కుటుంబంలో మార్గనిర్దేశర చేయడానికి లేదా ఇన్‌స్పైర్ చేయడానికి చెస్ ప్లేయర్స్ ఎవరూ లేరు, అయినా కూడా ఆటపై అతనికున్న అభిరుచి ఇంత దూరం తీసుకువచ్చింది. మొదటగా ఇంట్లో వారితో చెస్ ఆడటం ప్రారంభించారు గుకేశ్ . అక్కడే బేసిక్స్ నేర్చుకున్నారు. పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను గెలుచుకున్నారు. పని ముగించుకొని తండ్రి స్కూలుకు వచ్చేంత వరకు ఖాళీగా ఉండకూడదని పాఠశాల తర్వాత చెస్ ప్రాక్టీస్ సెషన్ కోసం పేరు నమోదు చేసుకున్నారు గుకేశ్ . అతని ప్రతిభను గుర్తించిన కోచ్ అతనికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అతనికి తల్లిదండ్రులు, పాఠశాల నుంచి మద్దతు లభించింది. స్థానిక టోర్నమెంట్లలో పాల్గొనడం ప్రారంభించారు. బహుమతులు గెలుచుకున్నారు.. 2015లో గోవాలో జరిగిన నేషనల్ స్కూల్స్ చాంపియన్‌షిప్‌ను గెలుపొందిన గుకేశ్, ఆ తర్వాత రెండేళ్లపాటు టైటిల్‌ను నిలబెట్టుకున్నారు. 2019 జనవరిలో అతను గ్రాండ్‌మాస్టర్ గౌరవం పొందాడు. భారత్‌లో ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కుడు గుకేశ్ . చెస్ ర్యాంకింగ్స్‌లో ఇండియా నుంచి రెండో స్థానంలో ప్రపంచవ్యాప్తంగా ఐదో స్థానంలో ఉన్న గుకేశ్, ఎలో ర్యాంకింగ్స్‌లో 2,750 పాయింట్లను అధిగమించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. గుకేశ్ 2016లో కామన్వెల్త్ చెస్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించాడు. స్పెయిన్‌లో 2018 అండర్-12 ప్రపంచ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నాడు. 2021లో గుకేశ్ యూరోపియన్ చెస్ క్లబ్ కప్‌లో స్వర్ణం సాధించాడు, అక్కడ అతను మాగ్నస్ కార్ల్‌సెన్‌తో పోటీ పడ్డాడు. ఫ్రాన్స్‌లో కేన్స్ ఓపెన్ 2020, నార్వేజియన్ మాస్టర్స్ 2021, స్పెయిన్‌లో మెనోర్కా ఓపెన్ 2022, ఎలైట్ నార్వే గేమ్స్ 2023తో సహా 10 ఓపెన్ టైటిళ్లను గెలుచుకున్నాడు గుకేశ్ .

# గ్రీన్ సిగ్నల్!

అమరావతి,బెజవాడ.. అంటే అదొక రాజకీయ వాడ. ఏపీలో రెండో ఆధ్యాత్మిక కేంద్రం. రెండు కొండల మధ్య అవతరించిన తొలి సాగునీటి ఆనకట్ట. జంటనగరాలకు వారధి ఈ బెజవాడ సొంతం. అంతే కాదు. మూడు కాలువలు.. మూడు ప్రధాన రోడ్ల నగరం. అభివృద్ధిలో ప్రభుత్వం ప్రాజెక్టులు ఊసే లేదు. కానీ ఏపీ రాష్ట్ర విభజన సమయంలో.. పునర్విభజన చట్టంలోబెజవాడ తెరమీదకు వచ్చింది. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మాణం హామీ లభించింది. బెంజిసర్కిల్.. రామవరప్పాడు.. ప్రాంతాల్లో రోడ్ల రద్దీకి తెరపడిందని విజయవాడ నగర ప్రజలు అంతులేని ఆనందం వ్యక్తం చేశారు. కానీ, ఈ హామీ పదేళ్లుగా ఊరింత దశలోనే జనానికి బహుదూరమైంది.తాజాగా కూటమి ప్రభుత్వం మెట్రో ప్రాజెక్టుల ఫైళ్ల బూజు దులిపింది. విశాఖ పట్నం, విజయవాడ మెట్రో రైళ్ల డీపీఆర్ తయారీలో నిమగ్నమైంది. ఇక నూతన మెట్రో పాలసీలో రాష్ట్రాల్లోని ఏ నగరంలో మెట్రో రైలు అవసరమని భావిస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండానే కేంద్రం మెట్రో ప్రాజెక్టులను నిర్మించే అవకాశం ఉంటుంది. రాష్ట్ర పునర్విభజన చట్టంలో చోటు చేసుకున్న విజయవాడ.. విశాఖ మెట్రోలను పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే. ఈ రెండు ప్రాజెక్టులను పట్టాలపై తీసుకు రావటానికి కేంద్రం సమాయత్తం అవుతోంది. ఈ ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించేలా ప్రతిపాదనలను అధికారులు రూపొందించారు. ఈ రెండు మెట్రో ప్రాజెక్టుల పూర్తి ఖర్చు రూ. 42, 362 కోట్లు కాగా.. కేవలం భూ సేకరణ కోసం ఖర్చు మాత్రమే ఏపీ ప్రభుత్వం భరించనుంది.

### మెట్రో కార్పొరేషన్ రెడీ

విజయవాడ నగరం.. ఒక రకంగా మహానగరమే. కానీ ఇక్కడ భౌగోళిక పరిస్థితిని పరిశీలిస్తే.. ఈ నగరంలో మూడు ప్రధాన రోడ్లకు ఇరువైపులా నగరం విస్తరించింది. ఒకటి మహాత్మాగాంధీ రోడ్డు ( బందరు రోడ్డు) , కారల్ మార్క్స్ రోడ్డు (ఏలూరు రోడ్డు).. ఇక కోల్కతా ..చెన్నై నేషనల్ హైవే. ఇది గుంటూరు, విజయవాడ జంట నగరాలకు వారధి. ప్రధానంగా ఆసియాలోనే పెద్ద పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ కేంద్రంగా రెండు కారిడార్ల నిర్మాణం తప్పని సరి . ఈ స్థితిలో ఏ రోడ్డుల్లో తొలి మెట్రో రైలు దూసుకుపోతుంది? ఏ రోడ్లను ఖరారు చేస్తారు? అనే ప్రశ్న ప్రజలను ఉవ్విళ్ళూరిస్తుంటే.. ఇక రియలల్టరు,, గత మూడు మాసాలుగా తమ బిజినెస్ ప్లానుల్లో బిజీ బిజీగా ఉన్నారు.

### తెరమీదకు రెండు కారిడార్లు

ఈ డీపీఆర్ లకు కేంద్రం అనుమతులు రాగానే తొలిదశ మెట్రో పనుల ప్రారంభానికి ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ సిద్ధంగా ఉంది. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ (పీఎన్‌బీఎస్) నుంచి గన్నవరం వరకు 25.85 కిలోమీటర్లలో కారిడార్ 1 పనులు, పీఎన్ఎస్ నుంచి బందరు రోడ్డు మీదుగా పెనమలూరు వరకు 12.45 కిలోమీటర్లలో కారిడార్ 2 కలిపి మొత్తంగా 38. 40 కిలోమీటర్ల మేరకు మెట్రో పనులు ప్రారంభించాలని భావిస్తోంది. కేంద్రం నుంచి అనుమతులు రావటం తథ్యమని భావించిన ప్రభుత్వం తన కార్యాచరణలో వేగం పెంచింది. విజయవాడ, విశాఖ నగరాల్లో కార్పొరేషన్, పోలీసు, రెవెన్యూ, విద్యుత్, తదితర శాఖలతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేస్తోంది. కారిడార్ మార్గంలో ఆయా శాఖలు తక్షణం చేయాల్సిన పనులను చర్చిస్తారు.

### భూసేకరణ సమస్య కాదు

మెట్రో స్టేషన్లకు భూ సేకరణ పనుల్లోనే ప్రభుత్వానికి అసలు సమస్యలు తలెత్తే పరిస్థితి ఉంది. అది స్వల్పమే. ఎందుకంటే .. విజయవాడ, విశాఖ నగరాల్లో మెట్రో ప్రతిపాదిత ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ ఇప్పటికే జరిగింది. అటు పెనమలూరు నుంచి ఇటు గన్నవరం నుంచి విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వరకూ సెంటర్ డివైడర్ పై పిల్లర్ల నిర్మాణ పనులకు ఇబ్బందులు లేవు. ఈ స్థితిలో భూసేకరణ కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. అందుకే టెండర్లు పిలిచి పనులు అప్పగించనున్నారు.

# స్వర్ణాంధ్ర విజన్–2047 ఆవిష్కరణ

అమరావతి,స్వర్ణాంధ్ర విజన్–2047 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25 వేల మంది హాజరయ్యారు. అంతకుముందు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో స్వర్ణాంధ్ర ఏ 2047 పై ఏర్పాటు చేసిన స్టాల్‌ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు సందర్శించారు. ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాలు.. పేదరికంలేని సమృద్ధికరమైన అవకాశాలు అందించే అద్భుత ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలు నైపుణ్యాలకు కేంద్రంగా రానున్న రోజుల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఆవిష్కృతమయ్యేలా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం రూపొందించిన పది సూత్రాలు స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలు. పేదరికం లేని సమాజం, ప్రతి కుటుంబానికి అవసరమైన వనరులు సమకూర్చడం, ఎదిగేందుకు అవకాశాలు కల్పించడం ఈ సూత్రం ప్రధాన లక్ష్యం. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్.. అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశం. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు – వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందించారు. స్వర్ణాంధ్ర స్టాల్ వద్ద సీఎం చంద్రబాబు ఫోటోలు దిగారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలని సూచించారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్‌ను 10సూత్రాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఆక్వా ఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని అన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజన్ స్వర్ణాంధ్ర 2047పై ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ట్రాఫిక్ ఆంక్షలు.. స్వర్ణాంధ్ర విజన్–2047 కార్యక్రమానికి శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజలు, అధికారులు తరలివచ్చిన నేపథ్యంలో విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ మళ్లిస్తున్నట్లు నగర ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. విజయవాడలోకి భారీ వాహనాలు రాకుండా నగరం వెలుపల నుంచే వాటి రాకపోకలను నియంత్రించనున్నట్లు తెలిపారు. విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్, గుడివాడ, పామర్రు అవనిగడ్డ మీదుగా మళ్లించనున్నట్లు చెప్పారు. చెన్నై– హైదరాబాద్ వెళ్లే వాహనాలను మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, నల్గొండ మీదుగా హైదరాబాద్‌కు మళ్లించనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

# లబ్దిదారులకు సొంత జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలు

అమరావతి, అమరావతిలో వైసీపీ ప్రభుత్వ హయంలో సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన ఆర్5 జోన్ పై కలెక్టర్ల సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ స్పష్టత ఇచ్చారు. కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన జగనన్న ఇళ్ల స్థలాల లబ్దిదారులకు వారి సొంత జిల్లాల్లోనే ఇంటి స్థలాలను కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ఎన్టీర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు సహకరించాలని కోరారు. భూములను ఎంపిక చేస్తే సీఆర్డీఏ నిధులు సమకూర్చనుందన్నారు. రాజధానికి సంబంధించిన 15 వేల కోట్ల రుణాన్ని ఆసియా అభివృద్ధి బ్యాంకు తమ బోర్డు మీటింగ్ లో క్లియర్ చేసిందని, డిసెంబరు 19 తేదీన ప్రపంచబ్యాంకు బోర్డు కూడా అమరావతి రుణంపై నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. జనవరి నాటికి 31 వేల కోట్ల రుణం అమరావతి నిర్మాణానికి అందుబాటులోకి వస్తుందన్నారు. జూన్ లో సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత రాజధాని నిర్మాణంపై రోడ్ మ్యాప్ ఇచ్చారని, గడచిన మూడు నెలల్లో ధ్వంసమైన రాజధాని గాడిన పెట్టగలిగామన్నారు. గడచిన ఐదేళ్లలో పనులు ఆగిపోయాయి, చాలా మెటీరియల్ దొంగిలించారని వివరించారు. రహదారులను కూడా తవ్వేశారని, యంత్రాలు కూడా పాడైపోయాయని చెప్పారు. మొత్తంగా అంతా ధ్వంసమైన పరిస్థితి అక్కడి నుంచి మొదలు పెట్టి పునర్నిర్మాణం దిశగా ముందుకెళ్తున్నట్లు వివరించారు. రాజధాని పునర్నిర్మాణం పై ఇంజనీర్లు, ఐఐటీ చెన్నై, హైదరాబాద్ నిపుణులతో అధ్యయనం చేయించి ఓ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామని, ఇప్పుడు కొత్త పనులు చేపట్టేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేయగలిగామన్నారు. రూ.20,500 కోట్ల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి పాలనా అనుమతులు కూడా తీసుకున్నట్టు తెలిపారు. హడ్కో నుంచి మరో రూ. 11 వేల కోట్లు కూడా రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందని మొత్తంగా 31 వేల కోట్ల రూపాయల మేర రుణం రాజధాని నిర్మాణాలకు అందుబాటులోకి వస్తుందన్నారు. కీలకమైన నిర్మాణాలతో పాటు రైతులకు ఇచ్చే ల్యాండ్ పూలింగ్ స్కీమ్ లే అవుట్ లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు కూడా ఈ నిధులతోనే పూర్తి చేస్తామన్నారు. రాజధానిలో పనుల్లో మానవ వనరులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కూడా ప్రపంచబ్యాంకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఆర్ 5 జోన్ కారణంగా మాస్టర్ ప్లాన్ లో ఇబ్బందులు వచ్చాయని, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని లబ్దిదారులకు ఆయా జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. లబ్దిదారులకు స్థలాలు ఇచ్చేందుకు ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు ముందుకు రావాల్సి ఉందన్నారు. ఇళ్ల స్థలాల కోసం డీపీఆర్ లు సిద్ధం చేస్తే అందుకు అనుగుణంగా నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయంలో అమరావతిలో పేదలకు ఇంటి స్థలాలను కేటాయించడంతో పాటు లే ఔట్ అభివృద్ధి పనులను చేపట్టాలని హైకోర్టు సూచించింది. 50వేల మందికి ఇంటి పట్టాలు కూడా జగన్ చేతుల మీదుగా జారీ చేశారు. విజయవాడ, గుంటూరు నగరాల్లో ఇళ్లు లేని వారికి అమరావతిలో ఇళ్ల స్థలాలు కేటాయించారు.

# ఇలాంటి సినిమాలు మానసిక ఆరోగ్యానికి హానికరం!



హైదరాబాద్,ఎంటర్‌టెయిన్‌మెంట్ మీడియం లో ప్రధానమైనది సినిమా. వీటి ప్రభావం సమాజంపై ఎక్కువగా పడుతుంది. ఒకప్పుడు ఇంటిల్లిపాదినీ ఆకట్టుకునే సినిమాలు వచ్చేవి. కానీ ఇప్పుడు అలాంటి ఫ్యామిలీ సినిమాలు ఏడాదికి ఎన్నివస్తున్నాయి. ఇప్పుడు సినిమాల్లో కథలు ఎలా ఉంటున్నాయి? ఆ మధ్య వచ్చిన బిజినెస్ మ్యాన్ అనే సినిమాలో హీరో మాఫియాను ఓ వ్యాపారంలా మార్చి దేశ రాజకీయాలనే మార్చాలని చూస్తాడు. ఇందుకు గూండాయిజాన్ని వైట్ కాలర్ జాబ్‌లా కలరింగ్ ఇస్తాడు. ఇక సలార్ అనే సినిమాలో హీరో ముద్ర ఉన్న లారీలను ఆపేందుకు కస్టమ్స్ ఆఫీసర్లు, పోలీసులు వణికిపోతారు. కేజీఎఫ్‌లో హీరో కేంద్రప్రభుత్వాన్నే గడగడలాడిస్తాడు. నేరం చేయడం లోనూ స్టైల్ ఉంటుందని యువతలో క్రేజ్ నింపుతాడు. పుష్ప సినిమాల్లో ఎర్రచందనం ఎలా స్మగ్లింగ్ చేయాలో కొత్త వాళ్లకు క్లాసులు చెప్పినట్టుగానే ఉంటుంది. కొత్తగా వస్తున్న డ్రింకర్ సాయి అనే సినిమా ట్యాగ్ లైన్.. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్. ఇందులో బూతులు మాట్లాడటం.. ఎప్పుడూ తాగుతూ ఉండటం.. అమ్మాయిల వెంటపడటమే యువకుల లక్షణం అన్నట్టుగా చూపించారు. అంతి మంగా అన్ని సినిమాల్లోనూ కష్టపడకుండానే డబ్బు గుట్టలుగా వచ్చి మీద పడిపోవాలి.. హీరో అనుకున్న అమ్మాయి అతడికి దక్కాలి. అందుకు ఏం చేయడానికైనా వెనుకాడొద్దు అన్న ఒకే ఒక సిద్దాంతం కనిపిస్తుంది. మరి ఇలాంటి సినిమాల వల్ల సమాజానికి ఏం ఉపయోగం..? సినిమా లతో సమాజంలో పాజివిటీవీని పెంచకపోయినా ఫర్వాలేదు కానీ, నెగిటివిటీని పెంచుతుం డటమే ప్రస్తుతం వచ్చిన సమస్య.పన్నులు పెంచితే తప్పేమి..?సినిమా అంటే వ్యాపారం అవును.. అది ఎవరూ కాదనలేని సత్యం. సినిమాలు తీసేందుకు కోట్లలో ఖర్చు అవుతుంది. దానిని రాబట్టుకు నేందుకు ఎన్నోరకాల మ్యాజిక్కులు చేయాల్సి ఉంటుంది. అందు కని నరుక్కోవడాలు.. చంపుకోవ డాలతో హింసను మాత్రమే హైలైట్ చేయడం వల్ల సమాజానికి జరుగుతున్న నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు? కొంతమంది సినిమా పెద్దలు, ముఖ్యంగా మూవీ ఫిలాసఫర్ రామ్ గోపాల్ వర్మ అనేక మాధ్యమాల్లో మాట్లాడుతూ 'సినిమా నచ్చితే చూడండి.. లేకపోతే మానేయండి. అంతేకానీ, ఇలా తీయవద్దు.. అలా తీయవద్దు. అని చెప్పే అధికారం ఎవరికీ లేదు. సినిమా అనేది నిర్మాత, దర్శకుడు తయారుచేసిన ప్రొడక్టు. దాని ధర నిర్ణయించే అధికారం వారికే ఉంటుంది తప్ప మరెవరికీ ఉండదు. అందుకే సినిమా టికెట్ ధర రూ.10వేలు పెట్టినా నష్టం లేదు. ఇష్టమున్న వాళ్లే చూస్తారు.' అని కూడా సెలవిచ్చారు. నిజమే ఆ ఆర్గ్యుమెంట్‌లో వాస్తవం ఉన్నది. మరి సమాజానికి నష్టం కలిగిస్తున్న అనేక వస్తువులపై ప్రభుత్వాలు భారీగా పన్నులు విధి స్తాయి. మరి వయలెన్స్ కంటెంట్ ఉన్న సినిమాలకు ఎందుకు రెండింతలు, మూడింతల పన్ను విధించవద్దు అప్పుడు ఆ పన్ను కట్టేందుకు సిద్ధమైనవాళ్లే వయలెన్స్ సినిమాలు తీస్తారు.చెడు విషయంలోనూ మానవీయ కోణమేనా?నిజానికి ప్రభుత్వాలు.. సినిమాలను కేవలం వందల కోట్లతో నిర్మించారు అన్న కోణంలోనో.. లేక ఆ పరిశ్రమలో వేలమంది పనిచేస్తున్నారు అన్న మానవీయ కోణంలోనో చూస్తుంటాయి. కానీ, సిగరెట్లు, మద్యం మనుషుల ప్రాణాలు తీస్తాయి కదా.. వాటిపై ఎక్కువగా భారీగా పన్నులు వేసినట్టే వయలెన్స్ సినిమాలకు కూడా దాన్ని వర్తింపజేయాలి. సినిమాలో ఉన్న స్టాండర్డ్స్ ఆధారంగా సెన్సార్ బోర్డు వాళ్లు సర్టిఫికెట్ ఇచ్చినట్టుగానే ప్రభుత్వం కూడా వయలెన్స్ ఆధారంగా పన్ను శ్లాబులు అమలు చేయాలి. అలా చేయడం వల్ల సినీ పరిశ్రమ మూసివేయాల్సి వస్తుందని వాదనలు వస్తే.. సిగరెట్, మద్యం తయారీ పరిశ్రమలపై సైతం ఆంక్షలు తొలగించాలి. ఎందుకంటే ఆ పరిశ్రమల్లోనూ వేల మంది కార్మి కులు పనిచేస్తుంటారని మరిచిపోవద్దు. సినిమాల ప్రభావంతో నేరాలు పెరగడం.. గ్యాంగ్‌స్టర్ అనిపించుకునేందుకు యువకులు బహిరంగంగా హత్యలు చేయడం.. మారణాయుధాలతో వీడియోలు పోస్టు చేస్తున్న ఘటనలు నిత్యం కనిపిస్తూనే ఉన్నాయి.నేరాన్ని ప్రోత్సహించినా.. నేరమే!భారత రాజ్యాంగం ప్రకారం, నేరం చేయడమే కాదు.. నేరాన్ని ప్రోత్సహించినా నేరంగానే పరిగణిస్తారు. ఆ కోణంలో చూస్తే సినిమాల్లో నేరాలు చేయడాన్ని హీరోయిజంగా చూపించడం ముమ్మా టికీ తప్పే. అలాంటి సినిమాలపై నిషేధం విధించడం చట్టపరిధిలో లేకపోతే.. కనీసం అధిక పన్నులు విధించడం ద్వారా సమాజానికి కొంతైనా మేలు చేయవచ్చు. సిగరెట్, మద్యం ధరలు భారీగా పెంచడం వల్ల కనీసం కొంతమందైనా వాటికి దూరంగా ఉంటారు. అలాగే పన్ను భయంతో సినిమాల్లో కనీసం హింస కంటెంట్ తగ్గించే అవకాశాలు పెరుగుతాయి. అదే సమయంలో పాజిటివిటీ పెంచే సినిమాలకు అనేక రిబేట్లు ఇవ్వాలి. దీనివల్ల నిర్మాతల ఆలోచనా ధోరణిలోనూ మార్పు వచ్చే అవకాశం ఉన్నది.సినిమాల్లో నెగిటివిటీని తగ్గించాల్సిందే!నిజానికి ఎన్నో సినిమాలు ఫీల్ గుడ్ ఆంబియెన్స్‌తో ఉంటాయి. వాటిని చూసి సినిమా థియేటర్ నుండి బయటికి వచ్చినా మనస్సు ఆహ్లాదంగా ఉంటుంది. అయితే, మానసిక పరిశోధనల ప్రకారం మానవులు తాము చేయలేని అతీంద్రియ చర్యలను సినిమాల్లో చూసి మానసికంగా సంతోషపడతాడు. అందుకే ఫాంటసీ, సాధ్యం కాన్ని ÷టింగ్ సీక్వెన్స్‌లకు ఎప్పు డూ ప్రేక్షకాదరణ ఉంటుంది. అయితే, సినిమాల్లో చూపించే ఘటనలు నిజజీవితంలోనూ చేయాలి అనిపించేంత ఇంపాక్ట్ క్రియేట్ చేయడం వల్ల యువత నేరాల బాట పట్టే అవకాశం ఉన్నది. సినిమా ల ప్రభావంతో రియాలిటీకి, ఫాంటసీకి మధ్య ఉన్న తారతమ్యాన్ని యువత గుర్తించలేక పోతున్నది. కొన్ని సినిమాల్లో హీరో చేసే వయలెన్స్‌కి హీరోయిన్ పడిపోవడం చూపిస్తుంటారు. దాన్ని కొందరు మానసిక పరిపక్వత యువకులు కాపీ కొడుతూ అమ్మాయిల భద్రతకు ప్రశ్నార్థకంగా మారుతున్నా రు. ఇలా ఎన్నో అంశాల్లో సినిమాలు యువతపై చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయి.

# ఆ 35 నిమిషాలు : సాధారణమా? రాజకీయమా?

ముంబై: ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ జన్మదినోత్సవాలను ముంబైతోపాటు రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు కార్యకర్తలు ఘనంగా జరుపు కున్నారు. పవార్ 85వ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ముంబైతోపాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీతోపాటు అనేక మంది ప్రముఖులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా జన్మదినోత్సవం రోజున శరద్ పవార్ ఢిల్లీలోనే ఉండటంతో ఎన్సీపీ నేతలు, కార్యకర్తలతోపాటు అనేక పార్టీల నేతలు ఢిల్లీలోని ఆయన నివాసంలో స్వయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

స్వయంగా కలిసి..శుభాకాంక్షలు

శరద్ పవార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వెంట అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్, కుమారుడు పార్థ్ పవార్‌లతోపాటు ఎన్సీపీ (ఏపీ) సీనియర్ నేతలు ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజ్‌బల్, సునీల్ తట్కరే తదితరులున్నారు. వీరందరూ పవార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సమయంలో శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే కూడా అక్కడే ఉన్నారు. ఎన్సీపీ రెండుపార్టీలుగా చీలిపోయిన తర్వాత శరద్ పవార్‌తో అజిత్‌పవార్ భేటీ కావడం ఇదే తొలిసారి.

మంచి చెడులు మాత్రమే చర్చించాం: అజిత్‌పవార్

అజిత్ పవార్‌తోపాటు అనేక మంది ఎన్సీపీ (ఏపీ) సీనియర్ నేతలు శరద్ పవార్‌తో భేటీ కావడం అనేక చర్చలకు ఊతమిచ్చింది మళ్లీ వీరిద్దరూ ఒకటికానున్నారా అనే అంశంపై పెద్ద ఎత్తున ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే అలాంటిదేమిలేదని తమ కుటుంబ పెద్ద అయిన శరద్‌పవార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకే వెళ్లామని మంచిచెడులు, బాగోగుల గురించి మాత్రమే మాట్లాడుకున్నామని చెప్పారు. అయితే సుమారు 35 నిమిషాలపాటు అజిత్ పవార్, శరద్ పవార్‌ల మధ్య చర్చలు కొనసాగాయని, ఈ చర్చల్లో రాజకీయ అంశాలతోపాటు ప్రస్తుత రాజకీయ పరిణామాలపై కూడా చర్చలు జరిగి ఉండవచ్చని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. కాగా అయిదు దశాబ్దాలకుపైగా రాజకీయ అనుభవంతో రాజకీయ చాణక్యుడిగా గుర్తింపుపొందిన శరద్ పవార్ జీవిత విశేషాలను గురించి క్లుప్తంగా.....

తల్లినుంచే రాజకీయ వారసత్వం

పవార్, ఆయన కుటుంబీకులు రెండుతరాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ప్రస్తుతం మూడో తరం కూడా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజాదరణతో రాజకీయాలను కొనసాగిస్తున్నారు. మొదటగా శరద్ పవార్ తల్లి శారదాబాయి పవార్ పుణే జిల్లా లోకల్‌బోర్డ్ సభ్యురాలుగా ఎన్నికవ్వడంతో పవార్ కుటుంబ రాజకీయ ప్రస్థానం ఆరంభమైంది. ఆ విధంగా తల్లి నుంచే శరద్‌పవార్‌కు రాజకీయ వారసత్వం లభించింది. అనంతరం ఇంతింతై అన్నట్లుగా పవార్ రాష్ట్రంతో పాటు దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషించే స్థాయికి ఎదిగారు.

బారామతి ఎంపీగా ఏడు సార్లు...

శరద్‌పవార్ బారామతి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఏడుసార్లు విజయం సాధించారు. దీంతో ఆయనకు ఈ నియోజకవర్గం కంచుకోటలా మారింది. 1984 నుంచి 1991, 1995, 1997, 1998, 1999తో పాటు 2004లోనూ ఈ నియోజకవర్గంలో పవార్‌దే విజయం. దీంతో ఆయన ఈ లోక్‌సభ నియోజకవర్గానికి మకుటంలేని మహారాజుగా మారారు. కాగా 2009లో పవార్ తన కుమార్తె సుప్రియా సూలేను బారామతి లోక్‌సభ స్థానం నుంచి పోటీచేయించారు. ఆయన మాడా లోక్‌సభ సెగ్మెంట్ నుంచి పోటీచేసి విజయం సాధించారు.

కేంద్రరాజకీయాల్లోకి...



పవార్ 1991లో రాష్ట్ర రాజకీయాల నుంచి కేంద్ర రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఇటు రాష్ట్ర రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తూనే అటు కేంద్రంలో ఒక్కో మెట్టు ఎక్కసాగారు. ఈ నేపథ్యంలో 1993లో మరోమారు ఆయన్ను రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి వరించింది. తదనంతరం 1995లో మరోసారి అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుని పాత్రను పోషించారు. ఆ తరువాత కేంద్రరాజకీయాలలో చురుకుగా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. 1998 మార్చి 22న లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుని పాత్ర పోషించే అవకాశం లభించింది. ఈ నేపథ్యంలో మరోసారి కాంగ్రెస్‌పై తిరుగుబాటు ప్రకటించి 1999 మే 20న పార్టీని వీడారు. నెలరోజుల్లోనే 1999 జూన్‌లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)ని స్థాపించారు. అనంతరం 1999 అక్టోబరు ఏడవ తేదీన మరోసారి ఎంపీగా విజయం సాధించారు. 2004 ఎన్నికల అనంతరం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

లక్ష మెజార్టీతో అజిత్ పవార్ గెలుపు...

ఎన్సీపీ రెండుగా చీలిపోయిన తర్వాత మొట్టమొదటిసారిగా జరిగిన లోకసభ ఎన్నికల్లో ఎన్సీపీ(ఎస్పీ)తరపున బారామతి ఎంపీగా సుప్రియా సూలే గెలిచారు. ఎరద్‌పవార్ కుమార్తె ఎన్సీపీ (ఎస్పీ) పార్టీ నుంచి విజయం సాధించింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీ రాష్ట్రవ్యాప్తంగా మంచి ఫలితాలు సాధించింది. ముఖ్యంగా అజిత్‌పవార్ లక్షకుపైగా ఓట్లతో విజయం సాధించి బారామతి అసెంబ్లీ నియోజకవర్గంలో శరద్‌పవార్ ప్రాభవానికి చెక్‌పెట్టారు.

50 ఏళ్లకుపైగా రాజకీయాల్లో..

మొట్టమొదటిసారిగా 1967లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బారామతి నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అప్పటినుంచి వెనుతిరిగి చూడలేదు. తరువాత తరువాత అసెంబ్లీతో పాటు లోక్‌సభ నియోజకవర్గంపై కూడా పట్టుసాధించారు. 1972లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి విజయం సాధించారు. ఇదే సంవత్సరం ఆయనకు మంత్రి మండలిలో స్థానం లభించింది. 1978 జూలై 12వ తేదీన నలుగురు మంత్రులతో కలసి కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చారు. జూలై 17వ తేదీన మంత్రి పదవికి రాజీనామా చేసి ఇతర పార్టీలతో కలిసి 'పురోగామి లోక్‌షాహీ ఆఘాడీ'(పులోద్)ను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయ్యారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో అతి పిన్నవయసు ముఖ్యమంత్రిగా చరిత్రకెక్కారు. రెండేళ్ల అనంతరం 1980లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బారామతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మళ్లీ విజయం సాధించారు. అయితే ఆ ఎన్నికల్లో ఓటమి పాలై 1981 జులై 31 వరకు ప్రతిపక్షనాయకుని పాత్రకు పరిమితమయ్యారు. 1984లో మొట్టమొదటి సారిగా బారామతి లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 1986లో మరోసారి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన అనంతరం 1988లో జూన్ 25వ తేదీన రెండోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 1991 జూన్ వరకూ ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగారు.

# మాజీ ఎమ్మెల్యేతో సహా నలుగురికి ఈడీ నోటీసులు

హైదరాబాద్,భూదాన్ భూముల వ్యవహారంలో ఓ మాజీ ఎమ్మెల్యే సహా నలుగురుకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలంటూ అందులో పేర్కొంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్‌కుమార్‌ను ఈడీ ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే. తాజాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేతోపాటు వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డి, మరో ఇద్దరికి నోటీసులు ఇచ్చింది. ఐఏఎస్ అమోయ్‌కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ రెవెన్యూ పరిధిలోని 17వ సర్వే నంబర్‌లో 386 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అన్యాక్రాంతమైనట్టు ఆరోపణలు వచ్చాయి. ఇదే సర్వేనంబర్‌లోని ప్రైవేట్ భూమి 26 ఎకరాల్లో మెరుగు గోపాల్ యాదవ్ వెంచర్ వేసి సీలింగ్ ల్యాండ్‌ను కూడా కలుపుకున్నాడు. అయితే తమ భూమిలో గోపాల్ యాదవ్ వెంచర్ వేశాడని పలువురు రైతులు ఆరోపిస్తూ అప్పటి కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. తాతల కాలం నుంచి సాగుచేసుకుంటున్నామని, తమ పేరిట పట్టాలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లినా ఆయన పట్టించుకోలేదు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో ఈ వ్యవహారంపై నిగ్గుతేల్చేందుకు ఈడీ రంగంలోకి దిగింది.

# బీజేపీ అసంతృప్తి...

అమరావతి,ఏపీలో టీడీపీ కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. అయితే ఎక్కువగా టీడీపీ జనసేనకే ప్రయారిటీ ఇస్తోంది అని కమలనాథులు కుములుతున్నారు. తమకు నామినేటెడ్ పోస్టుల నుంచి మంత్రి పదవుల దాకా అన్యాయం జరుగుతోంది అని వాపోతున్నారు.మొత్తం 80 దాకా నామినేటెడ్ పదవుల పందేరం జరిగితే అందులో బీజేపీకి దక్కినవి కచ్చితంగా అయిదు కూడా లేవు అని అంటున్నారు. మంత్రి పదవులు తీసుకుంటే పాతిక మందితో ఉన్న కేబినెట్ లో ఒకే ఒక్కరికి ఆ చాన్స్ ఇచ్చారు. ఇక జనసేనకు నాలుగవ మంత్రి పదవిని కట్టబెడుతున్నారు. అది కూడా పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబుని తెచ్చి మరీ మంత్రి కిరీటం ఇస్తున్నారు.ఆయన చట్ట సభలలో దేనిలోనూ సభ్యుడు కారు. ఆ మాటకు వస్తే ఆయన ఇప్పటిదాకా ఎక్కడా గెలవలేదు. అలా చూస్తే కనుక ఆయనకు అంతగా అనుభవం లేకపోయినా కోరి తెచ్చి మంత్రి పదవిని ఇవ్వడం పట్ల అయితే చర్చ సాగుతోంది.జనసేనకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుండడం పట్ల బీజేపీ నేతలలో అయితే తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ దగ్గుబాటి పురంధేశ్వరిని ఎక్కడా పట్టించుకోవడం లేదని కూటమి ఫ్లెక్సీలలో ఆమె ఫోటో కూడా లేదని అంటున్నారు.కూటమి అంటే మూడు పార్టీల నేతలూ ఏ అంశం మీదనైనా చర్చించుకోవాల్సి ఉండగా చంద్రాబాబు పవన్ మాత్రమే భేటీ అవుతూ చర్చించుకుంటున్నారు అని అంటున్నారు. ఇవన్నీ ఇల్లా ఉంటే ఇపుడు నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో బీజేపీలో అసంతృప్తి సెగలు రాజుకుంటున్నాయి.వాటిని రాజేసింది కూడా బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు. ఆయన విశాఖ నార్త్ నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. శాసనసభలో ఆయన బీజేపీ పక్ష నేతగా ఉన్నారు. ఆయన తాజాగా ఒక చానల్ తో మాట్లాడుతూ తమకు ఈసారి సీట్లు రెట్టింపు అయ్యాయని కానీ మంత్రి పదవులు మాత్రం రెండింటికి ఒకటి అయిందని అన్నారు.వెనక్కి వెళ్తే 2014 నుంచి 2019 మధ్యలో బీజేపీకి కేవలం నలుగురు ఎమ్మెల్యేలు ఉంటే అందులో ఇద్దరికీ మంత్రి పదవులు దక్కాయని ఆయన గుర్తు చేస్తున్నారు. ఈసారి ఎనిమిది మంది ఉంటే ఒక్కరికే ఇచ్చారని అంటున్నారు బీజేపీలో అసంతృప్తి ఉందో లేదో చంద్రబాబే చూడాలని కూడా అంటున్నారు.మూడు పార్టీలను చూసి జనాలు ఓటు వేశారని మూడు పార్టీల కలయికతోనే గెలుపు సాధ్యమైంది అని ఆయన అంటున్నారు. అనుభవం ఉన్న వారికే అవకాశాలు ఇవ్వాలని అంటున్నారు. మొత్తం మీద చూస్తే మంత్రి పదవి విషయంలో రాజు గారు ఆశలు పెట్టుకున్నారు అని అంటున్నారు.ఇపుడు ఆ ఒకే ఒక బెర్త్ కాస్తా నాగబాబుకు వెళ్ళడంతో బీజేపీ కూడా అసంతృప్తిగా ఉందని అంటున్నారు. జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చిన తరువాత బీజేపీకి కనీసం రెండు అయినా ఇవ్వాల్సింది అని అంటున్నారు. అయితే జనసేనకే మరో మంత్రి పదవి అనడంతోనే ఇపుడు ఈ విధంగా కమలం పార్టీలో అసంతృప్తి వ్యక్తం అవుతోంది అని అంటున్నారు.

## బంగ్లాలో హిందువుల ఊచకోతపై మౌనమా?

ముంబయి, బంగ్లాదేశ్‌లోని హిందువుల రక్షణకు భారత్ తీసుకుంటున్న చర్యల గురించి ప్రధాని పార్లమెంటుకు తెలియజేయాలని శివసేన (యూబీటీ) అధ్యక్షుడు, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే కోరారు. బంగ్లాలో ఘోరం జరుగుతున్నా చర్యలు ఏవని అన్నారు. ఒక్క ఫోన్ కాల్‌తో రష్యా– ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగే శక్తి ఉన్న ప్రధాని.. బంగ్లాదేశ్‌లో హింసను మాత్రం ఆపలేరా?' అని ఉద్ధవ్ ఠాక్రే ప్రశ్నించారు. ముంబయిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భాజపా పాటించే హిందుత్వం కేవలం ఓట్ల కోసం మాత్రమేనని మండిపడ్డారు. 'బంగ్లాదేశ్ లో హిందువులు అణచివేతకు గురవుతున్నారు. ఇస్కాన్ కార్యాలయాలను తగలబెట్టారు. అయినా ప్రధాని మోదీ మౌనంగానే ఉన్నారు. బంగ్లాలో జరుగుతున్న ఘటనలకు వ్యతిరేకంగా నిలబడాలని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులందరి తరఫున మోదీని అభ్యర్థిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఐక్యత గురించి మన దేశంలో ప్రసంగాలు చేయడంతో ఉపయోగం లేదని.. భారతీయులను హింసకు గురి చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ ప్రపంచ దేశాలను చుట్టివచ్చే కార్యక్రమాలలో బిజీగా ఉండడం వల్ల ఆయనకు ఎంపీలను కలిసే సమయం కూడా ఉండట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ తరచుగా విదేశీ పర్యటనలకు వెళ్తుండడం వల్ల ఆయనకు మణిపుర్ అల్లర్లు, బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింస గురించి తెలిసి ఉండకపోవచ్చని అన్నారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో సురక్షితంగా ఉన్నారని.. మరి ఆ దేశంలో కష్టాలు పడుతున్న హిందువుల సంగతి ఏంటని ప్రధానిని ప్రశ్నించారు.

### మోడీ సభలో లేకుండా రాజ్యాంగపై చర్చలా

న్యూఢిల్లీ:సభలో ప్రధాని మోదీ లేకుండా రాజ్యాంగంపై చర్చలా?'అని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఎంపీ అఖిలేశ్ యాదవ్ య్యబట్టారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకుని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే హయాంలో వేలాది మంది సామాన్యులు దేశం విడిచి వెళ్లిపోయారని అన్నారు. చాలా మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నారని చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం నియంత పాలన సాగిస్తోందని, ఉత్తర్‌ప్రదేశ్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓటు వేయకుండా అడ్డంకులు సృష్టించిందని విమర్శించారు. 'మహిళలు పోలింగ్ కేంద్రానికి వెళ్లకుండా పోలీసులు గన్‌లతో బెదిరించి అడ్డుకున్నారు. అయినప్పటికీ ప్రాణాలకు తెగించి వారంతా పోలింగ్‌లో పాల్గొన్నారని సభకు వివరించారు. దేశ సరిహద్దుల్లో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, పొరుగున ఉన్న చైనా సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడుతున్నా తగిన చర్యలు తీసుకోవడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని విమర్శించారు.

# ఏజెన్సీలో చలి పులి.. వణికిపోతున్న ప్రజలు



ఆదిలాబాద్, ఒక వైపు పులి.. మరో వైపు చలి.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రజలు వణికిపోతున్నారు. ఉత్తరాది నుండి వీస్తున్న చలిగాలులతో ప్రజలు గజగజలాడుతున్నారు. అల్పపీడన ద్రోణి తీరం దాటడంతో రోజురోజుకు కనిష్ట ఉష్ణోగ్రతలు బెంబేలెత్తిస్తున్నాయి.నిన్న, మొన్నటి వరకు పెద్దపులుల సంచారం పల్లె సామాన్య జనానికి కంటి మీద కునుకు లేకుండా చేయగా, రెండు రోజులుగా పడిపోతున్న ఉష్ణోగ్రతలకు జనజీవనం స్తంభించిపోతోంది. ఉదయం రాత్రి వేళల్లో 6 నుంచి 9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవుతుండగా, మరో వారం రోజుల్లో ఐదు నుంచి మూడు డిగ్రీలకు పడిపోయే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది.దట్టంగా కమ్మేసే పొగ మంచు, అతి శీతల పవనాల నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వాతావారణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

24 మండల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 24 మండలాల్లో సింగిల్ డిజిట్‌లో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో ఎనిమిది డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. కొమురం భీం జిల్లా సిర్పూర్‌టీలో 8.3 డిగ్రీలు, భీంపూర్ అర్లిటిలో 8 డిగ్రీలు, మావల, జైనథ్, ఆదిలాబాద్ రూరల్, గుడిహత్నూర్, బజార్హత్నూర్, బేల, బోథ్ మండలాల్లో 8 నుండి 9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.నిర్మల్ జిల్లా పెంబి మండలంలో 8.3 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా తపాలాపూర్ లో 10.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమురం భీం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. మెదక్ జిల్లా శివంపేటలో గురువారం అత్యల్పంగా 9.4 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా నల్లపల్లిలో 9.7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది.

ఏజెన్సీలో మంచు దుప్పటి

ఎముకలు కొరికే చలికి తోడు ఏజెన్సీలో దట్టమైన మంచు కురుస్తోంది. వాహన రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దట్టమైన మంచు వాతావరణంలో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు. దట్టమైన మంచు వల్ల ఉట్నూర్, నార్నూర్, తిర్యాని, కెరమెరి, ఆసిఫాబాద్, జై నూర్ మండలాల్లో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పతనమవుతున్నాయి.వృద్ధులు పిల్లలు ఇంటి గడప దాటి బయటకు వెళ్లాలంటేనే గజగజలాడిపోతున్నారు. మరో వారం రోజులపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శీతల గాలులు వీస్తాయని, చలి తీవ్రత మరింత పెరుగుతుందని, అలాగే కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉట్నూర్ ఏజెన్సీలో ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి.

పిల్లలు.. వృద్ధుల పట్ల జాగ్రత్త

శీతలగాలులు ఇదే విధంగా కొనసాగితే పిల్లలు, వృద్ధులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి.ఉత్తర తెలంగాణ జిల్లాల్లో శీతల గాలుల తీవ్రత పెరిగింది. కొద్ది రోజులు ఇదే విధంగా చలి తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉత్తర, ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం అధికంగా ఉందని తెలిపారు.వారం రోజులపాటు వృద్ధులు పిల్లలు బయటకు వెళ్లకూడదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం పది గంటల వరకు చలి తీవ్రత అధికంగా ఉంటున్నందున పాఠశాల ప్రారంభ సమయం మరింత పెంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఏజెన్సీలో రగ్గులు పంపిణీ

ఆదిలాబాద్ జిల్లాలో ఏజెన్సీ వాసులకు ఎస్పీ గౌస్ అలం రగ్గులు పంపిణీ చేశారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఆయన రగ్గులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజనులు చలి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# జగన్ స్వయంకృతం.. తప్పులు సరిచేసుకుంటారా ..!

అమరావతి,వైసీపీలో పదవులు పొందిన వారు.. చాలా మంది ఆయారాం.. గయారాంలే ఉన్నారన్నది వాస్తవం. వారు ఎప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉంటే అటువైపే ఉంటారు. వారికి కావాల్సింది.. అధికారం మాటున వ్యాపారాలు చేసుకోవడమే. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి వారే.. వైసీపీ అధికారంలోకి వస్తుందని లెక్కలు వేసుకుని 2019కి ముందు వైసీపీలోకి చేరారు. ఇప్పుడు వారే.. తిరిగి కూటమిలోకి వెళ్లారు.

మరికొందరు కూడా ఇదే బాటలో ఉన్నారు.వీరిని తప్పుపట్టేవారు ఉన్నా.. ఏ నాయకుడికైనా అంతిమ లక్ష్యం అధికారమే కాబట్టి.. దీనిని తప్పు పట్టాల్సిన అవసరంలేదని చెప్పేవారు కూడా ఉన్నారు. ప్రస్తుతం వైసీపీని వదిలేసిన వారిలో ఒకరిద్దరు మాత్రమే జగన్ విధానాలు తప్పని చెప్పి పార్టీ మారారు. మిగిలిన వారంతా కూడా ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకులే కావడం గమనార్హం. ఎవరి లక్ష్యం వారిదే. అయితే.. అసలు తెలుసుకోవాల్సింది.. పార్టీల అధినేతలే. ఎవరికి పదవులు ఇస్తే.. మేలనే విషయాన్ని నాయకులే ఆలోచించుకోవాలి.ఈ విషయంలో జగన్ ఆలోచలను తప్పనేది ఎప్పుడో రుజువైంది. అయినప్పటికీ.. ఆయన మొండిగా ముందుకు సాగిన ఫలితంగా ఇప్పుడు పార్టీ నుంచి వెళ్లిపోయే వారిని చూసి ఎవరూ పార్టీపై జాలి పడడం లేదు. పైగా జగన్‌కు తగిన శాస్తి జరిగిందనే కామెంట్లు వినిపించేలా పరిస్థితి కనిపిస్తోంది. పార్టీని నమ్ముకు ని ఉన్నవారి కంటే.. కూడా అప్పటికప్పుడు పార్టీలో చేరిన వారికి పదవులు ఇవ్వడం.. ప్రాధాన్యం ఇవ్వడం వంటివి జగన్‌కు



మేలు చేయకపోగా.. కీడునే ఎక్కువగా చేశాయన్నది వాస్తవం.ఈ నేపథ్యంలోనే జగన్ తెలుసుకోవాల్సింది.. చాలానే ఉందని అంటున్నారు పరిశీలకులు. పార్టీని కాపా డుకునేందుకు ఎవరు ప్రయోజనకరంగా ఉంటున్నారో.. ఆయన తెలుసుకుని.. వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఆమంచి కృష్ణమోహన్ వంటి వారిని వదులు కోవద్దని.. చాలా మంది చెప్పినా వినక పోవడం.. సర్వేల పేరుతో కొత్తవారికి పదవులు ఇవ్వడం.. ముక్కు మొహం తెలియని వారిని నిలబెట్టడం వంటివి జగన్ కు అపార నష్టం కలిగించాయి. ఇప్పటికైనా జగన్ తెలుసుకుని తప్పులు సరిదిద్దుకుంటే మేలు జరుగుతుందని పరిశీలకులు చెబుతున్నారు.

# మోదీ సర్కార్‌కు సవాళ్లు.. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమవుతుందా ?




న్యూఢిల్లీ,కేంద్ర కేబినెట్ జమిలి ఎన్నికల బిల్లుకు గురువారం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. వచ్చేవారమే ఈ బిల్లును ప్రవేశపెట్టే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. జమిలి ఎన్నికల గురించి పూర్తి సమాచారం తెలుసుకునేందుకు ఈ ఆర్టికల్ ...కేంద్ర కేబినెట్ జమిలి ఎన్నికల బిల్లుకు గురువారం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చేవారమే ఈ బిల్లును ప్రవేశపెట్టే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విధానాన్ని కొన్ని పార్టీలు సమర్థిస్తుండగా మరికొన్ని వ్యతిరేకిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల అస్థిత్వాన్ని అణిచివేసేందుకే మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని విమర్శిస్తున్నారు. జమిలి ఎన్నికలు అంటే ఏంటి ? అవి ఎప్పుడు జరిగాయి? అనే విషయాలన్నీ ఈ స్టోరీలో తెలుసుకుందాం.

జమిలి ఎన్నికలు అంటే ?

దేశంలో లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడాన్నే జమిలి ఎన్నికలు అంటారు. భారత్‌కు 1947లో స్వాతంత్ర్యం వచ్చిన సంగతి తెలిసిందే. మొదటిసారిగా 1951 అక్టోబర్ 25 నుంచి 1952 ఫిబ్రవరి 21 వరకు జరిగాయి. ఆ సమయంలో దేశమంతటా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల జరిగాయి. ఆ తర్వాత 1957, 1962, 1967లో కూడా జమిలి ఎన్నికలే జరిగాయి. ఆ తర్వాత పలు కారణాల వల్ల కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూలిపోయాయి. దీంతో అక్కడ మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. దీంతో 1967 వరకు జరిగిన జమిలి ఎన్నికలకు బ్రేకులు పడ్డాయి. ఆ తర్వాత ఒక్కో ఏడాది వివిధ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతూ వచ్చాయి. అయితే 1980లో దేశంలో జమలి ఎన్నికలు నిర్వహించాలనే ప్రతిపాదన వచ్చింది. కానీ అది సాధ్యం కాలేదు. ఆ తర్వాత 1999లో లా కమిషన్ కూడా జమిలి ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. అప్పుడు దీనికి ముందడుగులు పడలేదు. 2014 పార్లమెంటు ఎన్నికలకు ముందు బీజేపీ పార్టీ మళ్లీ జమిలి ఎన్నికల అంశాన్ని లేవనెత్తింది. తాము అధికారంలోకి వస్తే జమిలి ఎన్నికలను నిర్వహిస్తామని మెనిఫెస్టోలో ప్రకటించింది. గత కొన్నేళ్లుగా బీజేపీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానాన్ని అమలు చేస్తామని చెబుతూనే ఉంది. చివరికి మోదీ ప్రభుత్వం జమిలి ఎన్నికల కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఓ కమిటీని ఏర్పాటు చేసింది. పలు రాజ్యాంగ సవరణలు చేసి దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు నిర్వహించవచ్చని ఈ కమిటీ సూచించింది.

2027 లేదా 2028లో జమిలి ఎన్నికలు

ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న క్రమంలో ఈ జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఒకవేళ ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిదే 2027 లేదా 2028లో జమిలి ఎన్నికలను నిర్వహించాలని మోదీ సర్కార్ యోచిస్తోంది. అయితే ఈ ఎన్నికలకు ముందు నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్) జరగాలి. అలాగే మహిళా రిజర్వేషన్ల బిల్లును కూడా అమలు చేయాలి. ఇవన్నీ జరిగిన తర్వాతే జమిలి ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జమిలి ఎన్నికలు సౌతాఫ్రికా, బెల్జియం, స్విడన్ వంటి దేశాల్లో కూడా జరుగుతున్నాయి. ఇదిలాఉండగా నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణ భారత్‌కు తక్కువ ఎంపీ స్థానాలు వస్తాయని, ఉత్తర భారత్‌కు ఎక్కువ స్థానాలు వస్తాయనే విమర్శలు వస్తున్నాయి. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ అంత ఫోకస్ పెట్టకపోయినా.. ఉత్తర భారత్‌లో పెరిగే ఎంపీ సీట్లతోనే ఎన్డీయే కూటమి మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రయోజనం ఉంటుందని ఆరోపిస్తున్నారు. కుటుంబ నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు డిలిమిటేషన్ ప్రక్రియ వల్ల అన్యాయం జరుగుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. మరి కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ ప్రక్రియలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై ఆసక్తి నెలకొంది. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందాలంటే లోక్‌సభ, రాజ్యసభలో దీనిపై ఓటింగ్ జరుగుతుంది. ఇందుకోసం మూడింట రెండొంతుల మంది సభ్యులు మెజార్టీ రావాలి. లోక్‌సభలో మొత్తం 545 మంది సభ్యులు ఉన్నారు. రెండొంతు అంటే దాదాపు 364 మంది ఎంపీలు జమిలి ఎన్నికల బిల్లుకు మద్దతుగా ఓటు వేయాలి. ఇక రాజ్యసభలో మొత్తం 245 మంది ఉంటారు. ఇందులో రెండొంతుల అంటే కనీసం 164 మంది సభ్యులు దీనికి అనుకూలంగా ఓటు వేయాలి. అయితే ప్రస్తుతం ఎన్డీయేకు కేవలం లోక్‌సభలో 293 మంది ఎంపీల మద్దతు మాత్రమే ఉంది. రాజ్యసభలో 125 మంది సభ్యుల బలం ఉంది. అయితే ఈ బిల్లు ఆమోదం పొందాలంటే ఎన్డీయే కూటమి ఇతర పార్టీల మద్దతు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. మెజార్టీ ఓట్లు వచ్చినట్లేతే ఈ బిల్లు ఆమోదం పొందుతుంది. ఆ తర్వాత జమిలి ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమవుతుంది. ఈ ఎన్నికల విధానానికి 30కి పైగా పార్టీలు సమర్థించగా.. కాంగ్రెస్‌తో సహా 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి.

ఈ రాజ్యాంగ సవరణలు అవసరం

జమిలి ఎన్నికలు ఆమోదం పొందాలంటే పలు రాజ్యాంగ సవరణలు చేయాల్సిన అవసరం ఉంది.

1. లోక్‌సభ, రాజ్యసభ కాలపరిమితికి సంబంధించి ఆర్టికల్ 83 సవరణ
2. రాష్ట్రాల అసెంబ్లీలకు ఐదేళ్ల పాటు గడువును నిర్దేశించే ఆర్టికల్ 172(1) సవరణ
3. ఎమర్జెన్సీ పరిస్థితులు వచ్చినప్పుడు సభ కాలపరిమితిని ఏడాదికి మించకుండా పార్లమెంటు చట్టం ద్వారా వీలు కల్పించే ఆర్టికల్ 82(2) సవరణ
4. రాష్ట్రపతికి లోక్‌సభను రద్దు చేసే అధికారాలు ఇచ్చే ఆర్టికల్ 85(2)(బి) సవరణ
5. గవర్నర్‌కు రాష్ట్రాల అసెంబ్లీని రద్దు చేసేందుకు అధికారం ఇచ్చే ఆర్టికల్ 174(2)(బి) సవరణ
6. రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలనకు వీలు కల్పించే ఆర్టికల్ 356కి సవరణ
7. ఎన్నికల కమిషన్‌కు సంబంధించి ఆర్టికల్ 324 సవరణ

# పసుపు సైన్యంలో గంపెడాశ..

అమరావతి, ఏపీ శాసన మండలిలో పరిపూర్ణ బలం కోసం కూటమి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. అసెంబ్లీలో తీర్మానించిన వివిధ బిల్లులకు పెద్దల సభ ఆమోదం అత్యవసరం. ప్రస్తుతం అసెంబ్లీలో నామమాత్రం బలంతో వైసీపీ అత్యంత దీన స్థితిలో ఉండగా.. శాసన మండలిలో కూటమి ప్రభుత్వం కంటే అత్యధిక బలంతో వైసీపీ చెలరేగిపోతోంది.ఈ స్థితిలో శాసన మండలిలో తమ బలాన్ని పెంచుకునేందుకు కూటమి సర్కారు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇదే తరుణంలో ఎమ్మెల్సీ హోదా కోసం.. తెలుగు తమ్ముళ్లల్లో త్యాగధనులు పసుపు కోటకు క్యూ కడుతున్నారు. ఇప్పటికే రాజ్యసభ ఉప ఎన్నికల వేడి చల్లారింది.ఇదే తరుణంలో ఎమ్మెల్సీ పదవుల కోసం ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే నలుగురు వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలికి రాజీనామా చేశారు. మరో 8 మంది అసంతృప్తితో వైసీపీలో ఇమడలేక పోతున్నారని ప్రచారం జరుగుతోంది.ఈ ఎనిమిది మంది కూడా శాసన మండలికి దూరం కానున్నారని రాజకీయ వర్గాల అంచనా. ఇక వచ్చే మార్చిలో మరో 5 ఎమ్మెల్సీ స్థానాల్లో ఖాళీలు ఏర్పడుతాయి. పొలిటికల్ ఎనలిస్టుల అంచనాలు నిజమైతే మొత్తంగా 17 స్థానాలను భర్తీ చేసే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే 10 స్థానాల్లో కూటమి ఎమ్మెల్సీలు ఉన్నారు. తదుపరి 17 స్థానాలనూ కూటమి కైవసం చేసుకుంటే వైసీపీ బలం తగ్గుతుంది.

కసరత్తులో అధినేత బిజీబిజీ

ఎమ్మెల్సీ పదవుల భర్తీపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కసరత్తు ప్రారంభించారు. కొందరు ముఖ్య నేతలను పిలిచి చర్చ ప్రారంభించారు. ఇప్పటికే జనసేన నేత నాగబాబుకు మంత్రి పదవి ఇస్తున్నట్టు ప్రకటించారు. ఈ ప్రకారం జనసేన ఎమ్మెల్సీ బెర్త్ నాగబాబుకు ఖరారు అయినట్టే.ఇక 16 స్థానాల్లో బీజేపీకి ఎన్ని? జనసేనకు ఎన్ని అనే లెక్కతేలితే.. తెలుగు తమ్ముళ్లల్లో ఎవరి ఆశలు నెరవేరుతాయో? ఓ అంచనా వస్తుంది. ప్రస్తుతం రాజకీయ నిరుద్యోగంతో నిరాశ నిస్పృహల్లో తల్లడిల్లుతున్న పసుపు వీరులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు.ఇప్పటికే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగా తెలుగుదేశం అభ్యర్థుల్ని ప్రకటించింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు పేరాబత్తుల రాజశేఖర్, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి



రాజేంద్రప్రసాద్ ఈ ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమయ్యారు. కూటమి పొత్తుల్లో సీటు లభించని త్యాగశీల అభ్యర్థుల్లో కొందరిని ఎమ్మెల్సీ హోదా వరించనుంది.వీరిలో పిఠాపురం నుంచి వర్మ, మాజీ మంత్రులు జవహర్, దేవినేని ఉమ, వంగవీటి రాధ, రెడ్డి సుబ్రహ్మణ్యం, గన్ని వీరాంజనేయులు, తిప్పేస్వామి, నల్లపాటి రాము, ప్రభాకర్ చౌదరి, కొమ్మాలపాటి శ్రీధర్ ఈ జాబితాలో ఉన్నారు . వైఎస్సార్సీపీ హయాంలో శాసనమండలిలో టీడీపీ స్వరం వినిపించిన మంతెన సత్యనారాయణ రాజు, బీదా రవిచంద్ర యాదవ్, టీడీ జనార్థన్, బుద్ధావెంకన్న, అంగర రామ్మోహన్ సీనియర్ మాజీ ఎమ్మెల్సీలుగా సీటు కోసం ఎదురు చూస్తున్నారు.

చాన్స్ ఇవ్వాలంటున్న ఆశావహులు

ఎమ్మెల్సీలుగా తమకే ఛాన్స్ ఇవ్వాలంటూ టీడీపీలో పార్టీ కోసం పని చేసిన ఆశావహులు కూడా కోరుతున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో కీలక సీనియర్ నేత పోతినేని శ్రీనివాసరావు, పీతల సుజాత ఎమ్మెల్సీ రేసులోకి వచ్చారు. యువగళం పాదయాత్రలో క్రియాశీలకంగా పనిచేసిన మద్దిపట్ల సూర్యప్రకాష్ ఈసారి అవకాశం దక్కుతుందనే ఆశతో ఉన్నారు.తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, చెంగల్రాయుడు, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, నాగుల్ మీరా, మోపిదేవి వెంకట రమణారావు, విష్ణువర్థన్రెడ్డి, మాంద్ర శివానందరెడ్డి, కలమట వెంకటరమణ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

# బంగ్లాదేశ్‌లో పరిస్థితులు దారుణం




న్యూఢిల్లీ, బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై జరుగుతున్న దాడులవ్యవహారంపై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ లోక్‌సభలో ప్రసంగించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంపై చర్చ జరగాలన్నది కాంగ్రెస్ సభ్యుల ప్రధాన డిమాండ్. ఈమేరకు అధికార ఎన్‌డీఏ, విపక్షాల మధ్య ఒప్పందం కుదరడంతో నేడు లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలు జరగనున్నాయి. కాగా రాజ్యసభలో ప్రతిపక్షాలు పెద్దఎత్తున చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ఛైర్మన్ ఎగువ సభను సోమవారానికి వాయిదా వేశారు. అయితే బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని జైశంకర్ పేర్కొన్నారు. వీటిని నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిషయ ంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు. మరోవైపు పాకిస్థాన్, భారత్‌కు మధ్య సత్సంబంధాలు నెలకొనాలంటే ఆ దేశంలో ఉగ్రవాదం పూర్తిగా నశించిపోవా లని.. అప్పుడే భారత్ పాక్‌తో చర్చలకు ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు తీవ్ర పరిస్థితులకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో బంగ్లాదేశ్ ఇద్దరు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వారిద్దరూ ఢాకా నుంచి పని చేయాలని సూచించినట్లు సమాచారం. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగిన్లట్లైంది. కాగా షేక్ హసీనా రాజీనామా అనంతరం ఆగస్టు 5 నుంచి అక్టోబరు 22 మధ్యకాలంలో మైనారిటీలపై 88 మతపరమైన హింసాత్మక ఘటనలు జరిగినట్లు ఇటీవల బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ నివేదికలో వెల్లడించింది. బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. బంగ్లాలోని పరిస్థితులను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిశితంగా పరిశీలిస్తున్నారని పేర్కొంది. అక్కడి హిందువులు, మైనారిటీలకు భద్రత కల్పించాలని ఇప్పటికే ఆ దేశ నాయకులకు స్పష్టం చేశామని వైట్‌హౌస్ ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపరిచేందుకు తాత్కాలిక ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

**స్వామివారిని దర్శనానికి 24 గంటల సమయం**

తిరుమల,కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా 21 కంపార్టుమెంట్లలో స్వామివారి దర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులు దర్శించుకోవడానికి 24 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 61,178 మంది భక్తులు దర్శించుకోగా 22,464 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

# భూమిపై కొత్త చరిత్ర సృష్టించబోతున్నాం..

న్యూఢిల్లీ,ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వచ్చే ఏడాది మహాకుంభమేళా జరగనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ తాజాగా ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి సంబంధించి పలు ప్రాజెక్టులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈసారి జరగనున్న మహాకుంభమేళాలో తొలిసారిగా ఏఐ, చాట్‌బాట్ సేవలు వినియోగించుకోబోతున్నామని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మహాకుంభమేళాకు దేశ ప్రజలందరూ తరలిరావాలని ప్రధాని పిలుపునిచ్చారు. " ప్రయాగ్‌రాజ్.. భూమిపై కొత్త చరిత్ర సృష్టించబోతోంది. మహాకుంభమేళాతో దేశం సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఉన్నతస్థితికి చేరుకుంటుంది. ఈ వేడుకను ప్రపంచ దేశాలు చర్చించుకునే విధంగా ఘనంగా నిర్వహిస్తాం. భారతదేశం అంటేనే పవిత్ర స్థలాలకు పుట్టినిల్లు లాంటిదని " ప్రధాని మోదీ అన్నారు. ఇదిలాఉండగా.. మహాకుంభమేళాలో అత్యవసర సమయాల్లో సిబ్బంది చేరుకోని ప్రాంతాలకు వెళ్లడం కోసం మూడు రోబోటిక్ ఫైర్ టెండర్లను ఉపయోగించనున్నామని అధికారులు తెలిపారు. ఈ రోబోలు మెట్లు ఎక్కడంతో సహా మంటలకు కూడా అదుపు చేస్తాయని చెప్పారు. అలాగే 35 మీటర్ల ఎత్తు నుంచి నీటిని స్ప్రే చేసే ఆర్టిక్యులేటింగ్ వాటర్ టవర్‌లు, అలాగే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.



అయితే అగ్నిమాపక సేవల కోసం గత కుంభమేళా కోసం కేంద్రం రూ.6కోట్లు కేటాయించగా.. ఈసారి దాన్ని రూ.67 కోట్లకు పెంచినట్లు వెల్లడించారు.

**మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు**

హైదరాబాద్,నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్?పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం తిరస్కరించింది. జల్?పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన ఘర్షణపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com